RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 151 | శుక్రవారం, 20 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## ఈ - కార్ రేసు రద్దు చేసింది రేవంతే

హైదరాబాద్ – ఈ– కార్ రేసులో కేసు పెట్టాల్సింది సీఎం రేవంత్ రెడ్డి పైనే అని అన్నారు. అంతటి ప్రఖ్యాత రేసింగ్ దేశానికి రాకపోవడానికి రేవంత్ రెడ్డే కారణమని పేర్కొన్నారు.కేటీఆర్ పై నాన్ బేలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులపై గురువారం రాత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ లో రేసింగ్ రావాలని చాలా ప్రయత్నాలు గతంలోనే జరిగాయని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫార్ములా రేసింగ్ కోసం ఎంతో ప్రయత్నం చేశాడని.. 2003 ప్రాంతంలో ఫార్ములా ఈ రేసింగ్ సీఈవో ను కలిసి హైదరాబాద్ కి రావాలని చంద్రబాబు అడిగారని తెలిపారు కేటీఆర్.



## మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు

తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. పది పరీక్షల టైం టేబుల్:మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్,మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్,మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్),మార్చి 26(బుధవారం) గణితం,మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్),మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్),ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్,ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1,ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2



## చరిత్ర తెలిస్తేనే భవిష్యత్తును తెలుసుకోగలం

- డిజిటల్ మీడియాతో పుస్తకాల ప్రాధాన్యత తగ్గుతోంది
- పోరాట వీరుల గురించి నేటి తరానికి తెలియజెప్పాలి
- హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్ :**

చరిత్ర తెలిస్తేనే భవిష్యత్తును తెలుసుకోగలమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ కలం, గళం ద్వారా సమాజానికి చైతన్యాన్ని అందించడంతో పాటు ప్రజా పోరాటాలు చేసిన కవులు, కళాకారులహాపేర్లు బుక్ ఫెయిర్ వేదికలకుహాపెట్టడం ద్వారా సందేశాన్ని ఇచ్చారని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు పోరాటంలో అమరులైన వారి గురించి చరిత్రలో కొంత నిర్లక్ష్యం ఉంటుందని తాను మాట్లాడానని గుర్తు చేశారు. సాయుధ రైతాంగ పోరాటం, తొలి , మలి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా చరిత కొంత వక్రీకరణకు గురైందని వాపోయారు. గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సమిదలైన వారి కంటే రాజకీయ ప్రయోజనం పొందిన వారికేహాఎక్కువ పేరు వచ్చిందన్నారు. ఆ ఉద్యమంలో పోరాటంలో చేసిన వారి పేర్లు చరిత్రలో ఉండాలని సూచించారు. చదివిన పుస్తకాలు, చైతన్య పర్చిన గానం నుంచి క్రోడీకరించి నేను ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పైన మాట్లాడానని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో డిజిటల్ మీడియా కారణంగా పుస్తకాల ప్రాధాన్యత తగ్గిపోతోందని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను నిర్వహించడం ద్వారా వచ్చే తరానికి స్ఫూర్తిని ఇస్తున్నారని నిర్వాహకులను అభినందించారు, ఈ బుక్ ఫెయిర్ ను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుందని భరోసానిచ్చారు. మంచి సందేశం ఇవ్వడం కోసమే బుక్ ఫెయిర్ లో తాను, మంత్రులుహా పాల్గొన్నామని వివరించారు. సామాజిక చైతన్యం , సమాజంలో వచ్చే మార్పుల పై చర్చించడానికిహా బుక్ ఫెయిర్ మంచి వేదిక గా ఉంటుందని అభిప్రాయపడ్డారు. కొత్త తరానికి తెలిసింది గూగుల్ మాత్రమేననీ, చరిత్రకారులు రాసినహా పుస్తకాలు చదవడం ద్వారా చరిత్రలో కనుమరుగైన వారికి చరిత్ర తెలుస్తుందని తెలిపారు. పోరాడి అమరులైన వారి గురించి చరిత్ర కారులు రాస్తేనే తెలుస్తుందని చెప్పారు. తమకనుకూలంగా రాయించుకున్న చరిత్ర నే అసలైన చరిత్ర అని గత పదేళ్ల నుంచి కొందరు ప్రచారం చేయించుకుంటున్నారని విమర్శించారు. చరిత్రకారులను గుర్తించుకోవడం కోసమే తెలుగు యూనివర్సిటీ కి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని తెలిపారు. కాళోజీ, దాశరథి లాంటి కవులెందరోహాతెలంగాణ తొలి ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారని చెప్పారు. అందె శ్రీ, గూడ అంజయ్య, గద్దర్ లాంటి వారు మలి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిహాఇచ్చారని ప్రశంసించారు. నిజమైన చరిత్రను తెలియజేయడానికి ఏర్పాటైన పుస్తక ప్రదర్శనకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తుందని సీఎం ఈ సందర్భంగా హామీనిచ్చారు.



## ఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో ఏ1గా కేటీఆర్

కేసు నమోదు చేసిన సీబీఐ

ఏ2గా ఐఏఎస్ అర్వింద్ కుమార్, ఏ3గా బీఎల్ ఎన్ రెడ్డి

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.

# అమరావతి నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదం



- ఏపీ క్యాబినెట్ భేటీలో కీలక బిల్లులకు ఆమోదం
- క్యాబినెట్ సమావేశంలో 21 అంశాలపై చర్చించాం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి
- 475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆమోదం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్ కు నిర్ణయం

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం) ఉదయం 11 గంటలకు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇరవై ఒక్క అంశాలు ఏజెండాతో ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి పనులను రద్దుచేసి తిరిగి మాడిఫై చేసిన ఐదు పనులకు రీ టెండర్ పిలిచేందుకు, అగ్రిమెంటు గడువు పొడిగించేందుకు క్యాబినెట్‌లో ఆమోదించారు. అమరావతి రాజధానిలో మొత్తం 20 ఇంజినీరింగ్ పనులకు రూ.8821 కోట్లు పరిపాలన అనుమతులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో 25 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు రూ.24316 కోట్లు మంజూరుకు ప్రతిపాదనకు ఆమోదించారు. 176 మంజూరు కేడర్ స్ట్రెంత్‌ను నూతనంగా ఏర్పాటైన 12 నగర పంచాయతీలు మున్సిపాలిటీలకు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు క్యాబినెట్‌లో ఆమోదించారు. ఈ సమావేశం వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. నేటి మంత్రివర్గ సమావేశంలో 21 అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు. గతంలో చేపట్టకుండా నిలిపివేసిన పనులను పునఃపరిశీలిస్తామని చెప్పారు. పరిశీలన తర్వాత ఆయా ప్రాజెక్టులు తిరిగి చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ముఖ్యంగా, అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు నేటి మంత్రివర్గం పచ్చజెండా ఊపిందని తెలిపారు. మూడేళ్లలో రాజధాని పనులు -




## పోరు బాటకు సిద్ధం కండి

- చంద్రబాబువి అబద్దాలు, మోసాలు.
- సూపర్ సిక్స్ హామీలు అటెకెక్కాయి
- ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు
- ఎక్కడ చూసినా లిక్కర్, శ్యాండ్ మాఫియానే
- ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త సోషల్ మీడియా సైనికుడు కావాలి
- ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలకు జగన్ దిశా నిర్దేశం

# అమరావతి రాజధాని నిర్మాణానికి 31 వేల కోట్లు సిద్ధం

- "అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుంది
- రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు
- అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తాం





**అమరావతి**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థతతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. "అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని -

తెలంగాణ సేన

# సంపాదకీయం

## మళ్లీ విద్వేషాలు విజృంభిస్తున్న వేళ..

కొందరి పేర్లు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయి. ఎంత కాలం గడిచిపోయినా చరిత్రలో వారి పేర్లను, వారు చేసిన పనులను చెరిపివేయడం అంత సులభం కాదు. పాములపర్తి వెంకట నరసింహారావు ఇదే డిసెంబర్ మాసంలో దివంగతులై రెండు దశాబ్దాలు గడచిపోయాయి. ఇప్పుడు మరోసారి ఆయన పేరు స్మరించుకునే అవసరం నేటి రాజకీయ నాయకులకు కలిగింది. సుప్రీంకోర్టుకు, జాతీయ సమగ్రతా మండలికి బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను కూడా విస్మరించి, ఆ పార్టీ అగ్రనేతల సమక్షంలో బాబ్రీ మసీదు కట్టడం కూల్చివేత జరిగింది. ఈ ఘటనకు పీవీనే చాలా మంది తప్పుపట్టారు. అయితే అంతకు సరిగ్గా ఏడాది ముందే 1991లో ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదింపచేసి దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మతపరమైన భావోద్వేగాలు తలెత్తకుండా చూసింది కూడా పీవీయే అన్న విషయం చాలా మంది మరిచిపోయారు! సంభల్‌లో మతపరమైన హింసాకాండ, మధురలో వివాదం నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ, కాంగ్రెస్ నేతలకు కూడా ఆ చట్టం గుర్తుకువచ్చింది. ఇదే ఏడాది ప్రథమంలో పీవీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఈ చట్టాన్ని రద్దు చేయాలని తమ పార్టీ నేతలే అంటుంటే వారించలేకపోతోంది. నరసింహారావును అనేక సార్లు అగౌరవపరిచిన కాంగ్రెస్ నేతలకు కూడా ఇప్పుడు పీవీ ప్రభుత్వమే ప్రార్థనా స్థలాల చట్టాన్ని ఆమోదింపచేసిన విషయం గుర్తుకు వచ్చింది. నిజానికి ఈ చట్టంపై మళ్లీ చర్చ రేపి తీగ లాగింది కొద్ది రోజుల క్రితం పదవీవిరమణ చేసిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్. ఒక మత ప్రదేశపు స్వభావాన్ని మార్చడం 1991 చట్టం క్రింద నిషేధించినప్పటికీ, ఆ ప్రదేశపు మత స్వభావాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయడాన్ని ఆ చట్టం అడ్డుకోలేదని చంద్రచూడ్ వ్యాఖ్యానించి ప్రస్తుత వివాదాలన్నిటికీ తెర లేపారు. దేశంలో అనేక ప్రాంతాల్లోని ప్రార్థనా స్థలాలలో సర్వేల కోసం పిటిషన్లు దాఖలయ్యాయి. వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో పురావస్తు శాఖ సర్వేకు ఆదేశించిన స్థానిక కోర్టు ఈ చట్టం ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నం చేసింది. ఆ తర్వాత 1991 చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. తాజాగా యూపీలోని సంభల్ మసీదులో అలాంటి సర్వేను జిల్లా కోర్టు అనుమతించినందుకే గత నెలలో మతపరమైన హింసాకాండ జరిగింది. ఈ నేపథ్యంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ప్రార్థనా మందిరాల విషయంలో దేశంలో అన్ని కోర్టులు యథాతథ స్థితి నెలకొనేలా చూడాలని గత వారం ఆదేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది. 1991 చట్టం చెల్లుతుందా లేదా అన్న విషయం తాము తేల్చేంతవరకూ ప్రార్థనా స్థలాల్లో సర్వేలు జరిపించాలని దాఖలైన పిటిషన్లను ఏ కోర్టూ నమోదు చేసుకోవద్దని, ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అసలు ఈ చట్టం రాజ్యాంగబద్ధతపై కేంద్ర ప్రభుత్వం నాలుగు వారాల్లో తన అభిప్రాయం ఏమిటో చెప్పాలని స్పష్టంగా నిర్దేశిస్తూ 2025 ఫిబ్రవరి 17 వరకు తదుపరి విచారణను వాయిదా వేసింది. దీనితో కనీసం మూడునెలల వరకైనా ప్రార్థనా స్థలాల విషయంలో మత పరమైన భావోద్వేగాలకు అడ్డుకట్ట వేసినట్లైంది.అయోధ్యలో రామజన్మభూమిపై బీజేపీ నిర్వహిస్తున్న ఉద్యమం తారస్థాయికి చేరుకుంటున్న సమయంలో అధికారంలోకి వచ్చిన పీవీ నరసింహారావు, వచ్చీ రాగానే దేశవ్యాప్తంగా ఇతర ప్రార్థనాస్థలాల్లో ఇలాంటి భావోద్వేగాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రార్థనాస్థలాల్లో యథాతథ పరిస్థితిని పరిరక్షించేందుకు చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు 1991 జూలైలో రాష్ట్రపతి వెంకట్రామన్ పార్లమెంటు ఉభయ సభల నుద్దేశించి చేసిన ప్రసంగంలోనే స్పష్టం చేశారు. ఆ తరువాత సెప్టెంబర్‌లో రెండు రోజుల పాటు లోక్‌సభలో అద్భుతమైన చర్చ జరిగింది. ఇటీవలి కాలంలో కొన్ని వర్గాలు దేశంలో అసహనం వ్యాప్తి చేయాలని చూస్తున్నాయని, ప్రజలు ఏనాడో మరిచిపోయిన వివాదాలను తిరగదోడి తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని, అలాంటి కొత్త వివాదాలు రేకెత్తకుండా ఉండేందుకే ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) బిల్లును ప్రవేశపెడుతున్నామని హెూంమంత్రి ఎస్.బి. చవాన్ స్పష్టం చేశారు. ప్రేమ, శాంతి, సుహృద్భావ వాతావరణాన్ని ఏర్పర్చడమే ఈ బిల్లు లక్ష్యమని అన్నారు. బీజేపీ నుంచి ఆడ్వాణీ, జస్వంత్ సింగ్, ఉమాభారతి, రాంనాయక్ తదితరులుబీ కాంగ్రెస్ నుంచి దిగ్విజయ్ సింగ్, పిఎం సయీద్, మణిశంకర్ అయ్యర్బీ సీపీఐ(ఎం) నుంచి సోమనాథ ఛటర్జీబీ సీపీఐ నుంచి ఇంద్రజిత్ గుప్తా, గీతా ముఖర్జీ అత్యంత ప్రతిభావంతంగా చర్చలో పాల్గొన్నారు. ఆ చర్చల ప్రామాణికతతో పోలిస్తే ఇవాళ్టి చర్చలు పేలవంగా కనిపిస్తాయి. ఈ బిల్లు వల్ల మనం సాధించేది ఏమీ లేదని, కొత్త వివాదాలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని ఆడ్వాణీ అన్నారు. ప్రతి వివాదానికీ పరిష్కారం లభించాల్సిందేనని, అన్ని మత ప్రదేశాల పూర్వ వైభవాన్ని పునరుద్ధరించాలని ఉమాభారతి స్పష్టం చేశారు. తర్వాతి కాలంలో బీజేపీకి మిత్రుడుగా మారిన అప్పటి జనతాదళ్(యు)కు చెందిన దళిత నేత ఒకరు ఈ బిల్లును బలంగా సమర్థించారు. ఈ దేశంలో 33 కోట్లమంది దేవుళ్లు ఉన్నప్పటికీ దేశంలోని 5,76,000 గ్రామాలకు స్వచ్ఛమైన నీరు అందడం లేదని గుర్తు చేశారు. లక్షలాది ప్రజలు ఆకలితో, వైద్య చికిత్సలు లేకుండా, ఉపాధి లభించకుండా మరణిస్తున్నారని, ఇలాంటి తీవ్రమైన అంశాలను పరిష్కరించకుండా మతపరమైన ఘర్షణల్లో కూరుకుపోవడం శోచనీయమని, ఎక్కడ మసీదు ఉందో, ఎక్కడ ఆలయం ఉందో తేల్చడం ప్రధానం కాదని సీపీఐ(ఎం) నేత సోమనాథ ఛటర్జీ అన్నారు. అదే సమయంలో అయోధ్య వివాదాన్ని చర్చల ద్వారా లేదా న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రార్థనాస్థలాల బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఒక్క అయోధ్యలో మినహా దేశంలో దాదాపు మూడు దశాబ్దాల పాటు ఎక్కడా ప్రార్థనాస్థలాల విషయంలో వివాదాలు రేగలేదు. ఒక్క అయోధ్య అంశం వల్లనే బీజేపీ క్రమక్రమంగా ఎన్నికల రాజకీయాల్లో పుంజుకొన్నది కనుక ఇతర అంశాలను పక్కన పెట్టింది. అయోధ్యతో బస్ ఝాంకీ హై, కాశీ మధురా బాకీ హై అని ఒకప్పుడు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు నినాదాలు చేసేవారు. కాని మేనిఫెస్టోలో మాత్రం ఇతర ప్రార్థనా స్థలాల గురించి ప్రస్తావించకుండా సంయమనం పాటించారు. కాశీ, మధుర మాటేమిటి? అని 2022 లో బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డాను ప్రశ్నించినప్పుడు ఏ వివాదమైనా కోర్టులు, రాజ్యాంగం ద్వారా పరిష్కరించుకోవాల్సిందేనని చెప్పారు. అయోధ్య ఉద్యమం ఒక మినహాయింపు మాత్రమేనని, ప్రతి మసీదులోనూ శివలింగం గురించి వెతకడం సరైంది కాదని ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. ఆసేతు హిమాచలాన్ని సమైక్య పరిచే శ్రీరాముడు వివాదాల్ని సృష్టించడని, ఆయన పరిష్కారాలు సూచిస్తారని రామమందిర ప్రారంభం తర్వాత ప్రధాని నరేంద్రమోదీ కూడా అన్నారు. చారిత్రక తప్పిదాలను సవరించడం కన్నా శాంతి సామరస్యాలతో కలసికట్టుగా జీవించడంపై దృష్టి కేంద్రీకరించాలని ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ వంటి బీజేపీ నేతలు కూడా అన్నారు.

# మన రాజ్యాంగంలో భారతీయత...!

భారత రాజ్యాంగంలోని భారతీయత ఏమిటి? భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభలలో మన సంవిధానంపై జరిగిన చర్చ ఆ ఆసక్తికరమైన ప్రశ్నను పూర్తిగా ఉపేక్షించింది. పాలక పక్షానికే కాకుండా ప్రతిపక్షానికీ అది ఒక ఇబ్బందికరమైన ప్రశ్నే. లోక్‌సభ ఎన్నికలలో సొంత మెజారిటీని సాధించుకోలేకపోయిన నేపథ్యంలో ప్రస్తుత దశలో ఆ ప్రశ్నను లేవనెత్తడం అంత వివేకవంతమైన పనికాదని పాలక పక్షం తప్పక భావించి ఉంటుంది. ఈ కారణంగా భారతీయ జనతా పార్టీ తన భావజాల పరమైన ఉత్సాహాన్ని నియంత్రించుకుని రాజ్యాంగాన్ని ప్రశ్నించే పనిని పార్లమెంటు వెలుపల తన మేధో మద్దతుదారులు, సహ ప్రయాణీకులకు వదిలివేసిందిబీ పార్లమెంటులో ప్రధానమంత్రి భారత రాజ్యాంగ పరిరక్షణకు తన నిబద్ధతను నొక్కి చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడంలో తమ ప్రభుత్వం అద్వితీయంగా వ్యవహరిస్తోందని ఆయన వివరించిన తీరు ఒక నిరర్థక హాస్య సన్నివేశంగా పరిగణించాలి. ప్రతిపక్షాలకు ఆ ప్రశ్న సైద్ధాంతికంగా ఒక జటిల సమస్యగా, సాంస్కృతికంగా చమత్కారపూరితమైనదిగా అనిపించి ఉండవచ్చు. కనుకనే అవి ఆ ప్రశ్నను నిర్లక్ష్యం చేశాయి. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో సావర్కార్ గురించి ప్రస్తావించినప్పుడు ఆ ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు ఉద్యుక్తుడు అయినట్టు కనిపించాడు కానీ ఆయన దానిపై మనసు పెట్టలేదు. అలా ప్రస్తావించి ఇలా వదిలివేశారు. ఆ చర్చ యథావిధిగా రాజకీయ వాదోపవాదాలుగా, పరస్పరం బురదజల్లుకోవడంగా దిగజారింది. పాలక ప్రతిపక్షాలు పట్టించుకోనంత మాత్రాన ఆ ప్రశ్న ప్రాధాన్యం కోల్పోతుందా? రాజ్యాంగం పట్ల భారతీయ జనతా పార్టీ కొత్త శ్రద్ధాసక్తులు, ప్రేమానురాగాలను చూసి మనం మోసపోకూడదు సుమా! మన రాజ్యాంగబద్ధ గణతంత్ర రాజ్యంపై కనిపించీ కనిపించకుండా జరుగుతున్న ఒక దాడి మధ్యలో మనం ఉన్నాం. మరి ఈ దాడికి రాజ్యాంగం న్యాయబద్ధతను ప్రశ్నించడం ఒక అనివార్యత. ఆ సంవిధాన భారతీయతను ప్రశ్నించడమనేది రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారి బలమైన ప్రధాన భావజాల అస్త్రం. సందేహం లేదు, అదొక ఆలోచనాత్మకమైన ప్రశ్న. నిబద్ధతతో దానిని తర్కించవలసి ఉంది. మన రాజ్యాంగాన్ని చాలవరకు మన వలసపాలకుల భాషలో ఆలోచించి రాయడం జరిగింది. ఆధునిక పాశ్చాత్య రాజ్యాంగవాద ఆలోచనాస్రవంతి నుంచి గ్రహించిన అంశాలతో భారత రాజ్యాంగ రచనా నిర్మాణం జరిగింది. ఆ రాజ్యాంగం 'భారతీయ సంప్రదాయానికి 'విరుద్ధమైనది'., 'విదేశీయమైనది' అని రాజ్యాంగ సభలోనే పలువురు సభ్యులు ఆక్షేపించారు. దాని 'భారతీయత' గురించి పలు ప్రశ్నలు అప్పుడే లేవనెత్తడం జరిగిందనే విషయాన్ని మనం మరువ కూడదు. ఆధునికతావాద, విశ్వజనీన దృక్కోణం ఈ ప్రశ్నకు సబబైన సమాధానం కాబోదనే వాస్తవాన్ని కూడా అంగీకరిద్దాం. 'ఆధునిక భారత రాజ్యాంగం విధిగా భారతీయమైనదిగా ఎందుకు ఉండాలి?' అని ప్రశ్నించవచ్చు. అయితే ఇది ఆ ప్రశ్నకు మాటకు మాటమాత్రమే అవుతుంది. ఇటువంటి అనుచిత ప్రతినిందతో ప్రయోజనముండదు. ప్రతి రాజ్యాంగమూ తన సొంత సందర్భంలో సాంస్కృతిక వాస్తవికత అనే పరీక్షలో నిలబడాలి. ఈ ఆధునికతా ప్రతిస్పందన కూడా ప్రతికూలంగా పరిణమించవచ్చనే వాస్తవాన్ని విస్మరించకూడదు. ఆధునిక రాజ్యాంగ నిర్మాతలు గతం నుంచి పూర్తిగా వేరుపడడానికి తీవ్ర ఆసక్తి చూపారు. ఈ కారణంగానే అది భారతీయత నుంచి వేరుపడిందని, మన నాగరికతా విలువలకు పరాయిదిగా ఉన్నదనే భావన చాలా మందిలో ఏర్పడేందుకు దారితీసింది. అసలు భారతీయత అంటే ఏమి కాదో మొదట చూద్దాం. భారత రాజ్యాంగం భారతదేశ గతం నుంచి ప్రభవించిందికాదు. రాజ్యాంగ నిర్మాతలు దానిని అలా ఉద్దేశించలేదు. 'విదేశీ'మైనది ఏదీ అంటకూడదు, సోకకూడదు అని కూడా వారు భావించలేదు దానితో ప్రభవించింది కానేకాదు. ఒక లిఖిత రాజ్యంగం అవసరమైన ఆధునిక రాజ్య వ్యవస్థ సందర్భాన్ని వారు విస్మరించలేదు. ఈ రీత్యా భారత రాజ్యాంగం అనేది ఒక విరోధాభాస. అనూ చానంగా వస్తున్న మన జీవనస్రవంతికి సంబంధించిన ఏదో ఒక లక్షణం ఉన్నంత మాత్రాన అది భారతీయమైనదని చెప్పడానికి వీలులేదు. రాజ్యాంగ లిఖిత ప్రతిపై భారతీయ ఇతిహాసాలు, పురాణ గాథలను చిత్రించిన బొమ్మలు దాన్ని భారతీయమైనది చేయలేదు. భారత శిక్షా స్మృతికి భారతీయ న్యాయసంహితగా పునః నామకరణం దాన్ని భారతీయమైనది చేయలేదు. భారత రాజ్యాంగంలో భారతీయతకు అన్వేషణ రెండు రూపాలను తీసుకుంటుది. ఒకటి మరో దానికంటే మరింత ఎక్కువగా మౌలికమైనది. అభ్యుదయ ఆకాంక్షాభరిత అవతారంలో ప్రామాణికతకు ఒక కొత్త నవీనత అవసరం. భారతీయ తరహా రాజ్యాంగం అంటే పాశ్చాత్య దేశాల నుంచి స్వీకరించిన రాజనీతి చింతనను పూర్తిగా వదిలివేయవలసి ఉంటుంది. మన నాగరికతా వారసత్వం ప్రాతిపదికన రాజ్యాంగ సంస్థలను పూర్తిగా సరికొత్త రీతుల్లో నిర్మించుకోవలసి ఉంటుంది. గాంధీ తన 'హింద్ స్వరాజ్'లో కోరింది ఇదే. కనుకనే శ్రీమన్ నారాయణ్ లాంటి గాంధేయవాదులు భారత రాజ్యాంగం భారతీయ మేధాశక్తికి న్యాయం చేయలేదని వాపోవడానికి కారణమయింది. గత శతాబ్దిలో అమలులోకివచ్చిన ఏ కొత్త రాజ్యాంగమూ (ఇరాన్, బొలీవియాని మినహాయిస్తే) ఈ ప్రామాణికత పరీక్షకు నిలబడలేవు. ప్రత్యామ్నాయ రాజ్యాంగం కోసం అన్వేషణ సహేతుకమైన ఆకాంక్షే కావచ్చుగానీ, అటువంటి రాజ్యాంగానికి సుసంబంధమైన ముసాయిదా అనేది ఏదీ ఎవరి వద్దా లేదు. ఈ దృష్ట్యా సంవిధానపరమైన భారతీయత అనేది ఇంకా రూపుదిద్దుకుంటున్న గుణమే. మరింత సాధ్యమైన వివరణ రచనాపరమైన మౌలికత. స్వీకరించి అంశాల పునర్ రూపకల్పనలో నవ్యదనం. భారత రాజ్యాంగ భారతీయతను ఈ దృష్ట్యా వివిధ గీటురాళ్లతో పరీక్షించవచ్చు: పాశ్చాత్య రాజ్యాంగ నిర్మాణ సంప్రదాయం నుంచి గ్రహించిన అనేక అంశాలను భారతీయ సందర్భానికి అనుగుణంగా ఎలా పునర్ సర్దుబాటు చేసి మార్చివేశారు? ఈ కొత్త ఏర్పాటు భారత నాగరికతా ప్రస్థాన ప్రశస్తతను ప్రతిబింబిస్తున్నదా? రాజ్యాంగానికి ప్రాతిపదికగా ఉన్న తాత్త్వికత మన మేధో సంప్రదాయాలతో ఏకీభవించేదిగా ఉన్నదా? ఈ రాజ్యాంగం పనిచేస్తున్న తీరు ఈ భావనలను ధ్రువీకరిస్తున్నదా? ఈ సమంజసమైన, ఉపయుక్తమైన ప్రశ్నలను అడిగినప్పుడు భారత రాజ్యాంగంలోని భారతీయతను మనం చూడగలుగుతాము. మూడు సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలోనే రాజ్యాంగాన్ని రాసి ఉండవచ్చు. అయితే ఒక శతాబ్దికి పైగా సాగుతున్న ఆలోచనల ద్వారా అది రూపుదిద్దుకున్నది. సారాంశంలో రాజ్యాంగం 'ఆధునిక భారతీయ రాజకీయ చింతన' నుంచి రూపుదిద్దుకున్న మౌలిక శాసనం. ఆ సమున్నత ఆలోచనా స్రవంతి ఏ ఒక్క వాదం లేదా దృక్పథానికి పరిమితమైనది కానందున, భారత్ గురించిన విభిన్న పోటీదాయక దార్శనికతల మధ్య సమతుల్యతను మన రాజ్యాంగం ప్రతిబింబించింది. మన మేధో సంప్రదాయాల విభిన్న, బహుళ రీతుల పట్ల ప్రగాఢ అవగాహనతో అది పరిపుష్టమయింది. వలస పాలన అందించిన ఆధునికత ప్రభావంతో మన రాజ్యాంగం ఒక నవ్య సొంత భారతీయ ఆధునికతను రూపొందించేందుకు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నించింది. రాజ్యాంగ నిర్మాణాన్ని ప్రభావితం చేసిన సత్ సంకల్పమది. గత 75 సంవత్సరాలుగా న్యాయశాస్త్ర మీమాంస, న్యాయవివాదాల పరిష్కార అనుభవాలు భారత ప్రజలు%–% రాజ్యాంగం గురించి వినని వారితో సహా %–% ఈ భారతీయ రాజ్యాంగ నైతికతా స్పృహను కలిగి ఉన్నారని, దానికి నిబద్ధులయి ఉన్నారని చూపుతున్నాయి. భారత రాజ్యాంగ భారతీయతా గుణం మీకు కనిపించదు. సుపరిచితాలు అయిన వివిధ లక్ష్యాలు, రీతి రివాజులను ఒక కొత్త విశిష్ట మౌలిక శాసనపత్రాన్ని రూపొందించేందుకు కలిపివేయబడ్డాయి. ప్రామాణిక సమాఖ్య రాజ్యానికి బదులుగా 'యూనియన్ ఆఫ్ ఇండియా'గా రూపకల్పన చేయడం ఆధునిక యుగ పూర్వపు రాజ్య వ్యవస్థ బహుళ అంతస్థులకు అనుగుణంగా ఉంది. యూరోపియన్ శైలిలో 'జాతి%–%రాజ్యం'గా కాకుండా 'రాజ్య%–%జాతి' (స్టేట్%–%నేషన్)గా జరిగిన నిర్మాణం సాంస్కృతిక, సామాజిక వైవిధ్యాన్ని సంపూర్ణంగా గౌరవించిన మన ప్రాచీన సంప్రదాయాన్ని ప్రతిబింబించింది. భారత రాజ్యాంగ లౌకికవాద లక్షణాలు అమెరికన్ లేదా ఫ్రెంచ్ తరహా లౌకికవాదానికి ప్రతిరూపాలు కావుబీ 'సూత్రబద్ధ దూరం'ను పాటించే భారతీయ తరహా లౌకికవాదం మైత్రీ సంప్రదాయం నుంచి స్ఫూర్తి పొందింది. సర్వ ధర్మ సంభవ అనే భావం ఆదర్శానికి అది సన్నిహితంగా ఉన్నది. భారత రాజ్యాంగ 'సామ్యవాద' లక్షణాలు కరుణ లేదా క్రియాశీల దయ అనే సూత్రానికి కొనసాగింపు. అవును, కుల వ్యవస్థ, అస్పృశ్యత దురాచారాల తిరస్కృతి సుదీర్ఘ సామాజిక, మత సంస్కరణల సంప్రదాయాల ప్రాతిపదికన జరిగింది. భారత్‌లో పరంపర అనేది గతాన్ని పరిరక్షించుకోవడం గురించి కాదు, అది మన వర్తమానాన్ని పునర్ చైతన్యపరచుకుని, పునశ్శక్తిమంతం చేసుకోవడం గురించి. ముందటి తరాల నుంచి గ్రహించిన వివేకంలోని మంచిని స్వీకరించి, దానికి కొత్త గుణాత్మక రూపమివ్వడంబీ చెడు లేదా కాలం చెల్లిన దాన్ని త్యజించడం ఆధారంగా జరిగడమే పరంపర పరమార్థం. ఇదే మన రాజ్యాంగం చేసింది. భారత రాజ్యాంగ భారతీయత బ్రెడ్ పకోడా లాంటిదని చెప్పవచ్చు. విదేశీ తెల్ల రొట్టెను ప్రామాణికమైన భారతీయ ఆహారంగా మార్చివేసింది. లేదూ, గ్రహించిన సాంకేతికతను భారతీయ స్ఫూర్తి, విలువలను ప్రతిబింబించే ఒక కళారూపాన్ని నిర్మించేందుకు ఉపయోగించే భారతీయ సినిమా లాంటిది. బ్రెడ్ పకోడా లేదా భారతీయ సినిమాలా భారత రాజ్యాంగమూ మన దేశీయ ప్రతిభకు ఒక నిదర్శనం%–% అది చాలా అధునికమైనది, విలక్షణంగా భారతీయమైనది

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఓయూ విద్యార్థులు

- డిఎస్ఎ, భీమ్ వార్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటాల దగ్ధం
- లిఅమిత్ షా తన మాటలను వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్: కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా నిన్న పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసినా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద డిఎస్ఎ, భీమ్ వార్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ అమీత్ షా చిత్రపటాల దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఎ, భీమ్ వార్ విద్యార్థి సంఘాల బాధ్యులు శ్రావణ్, శ్రీకాంత్ లు మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న మూల వాసులను ఆర్య బ్రాహ్మణులు వర్ణ వివక్ష పేరుతో వేల సంవత్సరాలుగా దోపిడీకి గురిచేస్తూన్న ఈ మనువాదుల నుండి కాపాడడానికి ఏనాడు ఏ దేవుడు కూడా వారి కోసం రాలేదు. కానీ, వేల సంవత్సరాలుగా వర్ణ వ్యవక్ష పేరుతో దోపిడీకి గురి అవుతు అన్యాయానీకి, అణచివేతకు గురి అవుతున్న ఈ దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం అనే గ్రంథం ద్వారా అణగారిన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించి వేల సంవత్సరాలగా ఆర్యా బ్రాహ్మణీయ మనువాదులు చేస్తున్న దోపిడీ నుండి ఈ ప్రజలను అభివృద్ధి పథంలోకి నడిపించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అలాంటి బాబాసాహెబ్ పేరు తలవడం మాకు ఫ్యాషన్ కాదు, అంబేద్కర్ పేరు ఒక విప్లవం అని, తన జీవితాంతం బడుగు బలహీన అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని అలాంటి వ్యక్తి పేరు తలవడం అనేది మా ఆత్మగౌరవం అని వారన్నారు. అలాగే నిన్న పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన అమిత్ షా ఈ రోజు నువ్వు అస్థానంలో ఉండి మాట్లాడుతున్నావంటే అది అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లనే అనే విషయం మర్చిపోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడటం సిగ్గుచేటని, భారతదేశాన్ని హిందు రాజ్యంగా మార్చి మనువాదాన్ని అమలులోకి తీసుకవచ్చే ప్రయత్నంలో భాగంగా, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ అధికారంలోకి వచ్చిన మీరు ప్రజాస్వామిక వాదులపై దాడులు చేస్తూన్నరన్నారు. దేశంలో అంబేద్కర్ వాదులు చైతన్యం అవుతున్నారనే అక్కసుతో అమిత్ షా పార్లమెంట్ లో ఈ వాక్యాలు చేయడం భారతదేశానికే అవమానం అని వెంటనే అమిత్ షా తన వాక్యాలను వెనక్కి తీసుకొవాలని, ఆయనను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలనీ వారు డిమాండ్ చేసారు.

లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థులను, ప్రజాస్వామిక వాధులను ఐక్యం చేసి బీజేపీ, దాని అనుబంధ మనువాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు క్రాంతి రాజ్, ఉదయ్, దివాకర్, ప్రశాంత్, మహేష్, జయప్రకాశ్, హన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులొద్దు

అమరావతి, డిసెంబరు 19 : మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలక వర్గాలపై అవిశ్వాస తీర్మానం పెట్టే సమయాన్ని కుదించరాదని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. వాటి పదవీకాలం వచ్చే ఏడాది మార్చి, నవంబరుల్లో పూర్తవుతున్నందున ప్రత్యేకంగా పనిగట్టుకుని ఎందుకు దించేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. కక్ష సాధింపులు అవసరం లేదని.. విలువలతో కూడిన రాజకీయాలు చేద్దామని ఆయన స్పష్టం చేశారు. గురువారమిక్కడ వెలగపూడి సచివాలయంలో చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆ సందర్భంగా స్థానిక సంస్థల పాలక వర్గాలపై అవిశ్వాసం పెట్టే విషయమై చర్చ జరిగింది. గతంలో అవిశ్వాసం పెట్టడానికి ఏడాది సమయం ఉండేది. దానిని గత వైసీపీ ప్రభుత్వం మార్చి.. పదవీకాలం నాలుగేళ్లు పూర్తయ్యేవరకు అవిశ్వాసం పెట్టరాదని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీల మేయర్లు, చైర్‌పర్సన్లుగా వైసీపీకి చెందిన వారే ఉన్నారు.

# " జ్ఞాన గర్వం "

అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్
జ్ఞానమే మురిసిన గర్వం అంబేద్కర్
అజ్ఞానాంధకారాన్ని చీల్చే వెలుగు అంబేద్కర్
మనువాద గుండెల్లో ఎరుపెక్కిన మంట అంబేద్కర్
నిజంవైపు నడిపించే నిఖార్సు పూల బాట
అంబేద్కర్
భానిసత్వానికే సంకెళ్ళేసిన బలశాలి అంబేద్కర్
త్యాగమే తరించే మొదటి తనయుడు అంబేద్కర్
కుల మత కోరల నుండి
కొట్లమందిని కాపాడిన స్వేచ్ఛ అంబేద్కర్
మరణాన్నే జయించి దేశ బ్రతుకులో జీవించే
జీవశిల అంబేద్కర్.
బోధిస్తాం,సమీకరిస్తాం,పోరాడుతం.
అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్.



నేపా.సంతోష్ అచ్యుత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజీ ప్రతిభా పురస్కార గ్రహీత.

# యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ను కలిసిన గాడిపల్లి భాస్కర్



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును వారి కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ( గడా) గా గజ్వేల్ లో విధులు నిర్వహించిన హనుమంతరావు హయాంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఘననీయమైన అభివృద్ధి సాధించిందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే ఆఫీసర్ హనుమంతరావు అని, గజ్వేల్ ప్రాంతవాసులు హనుమంతరావు సేవలు ఎప్పుడు మరువరు అని, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కి పలాభిషేకం



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : లాల్ దర్వాజా మోడ్ నైరు ట్యాచు శాలిబండ లో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ శివకుమార్ ఆధ్వర్యంలో.వారు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పాలాభిషేకము చేసినాము.నిన్న పార్లమెంట్లో హోమ్ మినిస్టర్ అమిత్ షా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి అవమానపరిచే వాక్యాలు చేసినందుకు ఆయన తక్షణము పార్లమెంటులో క్షమాపణ కోరాలని లేని పక్షాన బిజెపి పార్టీ అధ్యక్షులు మరియు ప్రధానమంత్రి ఆయనకు మంత్రి పదవి నుంచి బర్ తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనుకుంటూ పలకడం అలా అంటూ దేవుని పేరు తలుచుకుంటే ఏడు జన్మలు స్వర్గంలోకి వెళ్తామని అనడం జరిగినది. ఈయన ఒక్క జన్మలోనే జైలుకు వెళ్ళినాడు తడిపాడైనాడు ఆయన చరిత్ర ఇది. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ మహిళలకు ప్రత్యేక హక్కులను కల్పించిన భారత రాజ్యాంగం మాకు కవచం లాంటిది రాబోయే రోజుల్లో బహుజనుల ఐక్యతను చూయిస్తాము ముక్తకంఠముతో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ, సాప కృష్ణ,ఆలంపల్లి నరేందర్,మంత్రి ప్రేమ్ కుమార్ సుధాకర్ శివ (డల్లు) నరసింహ, సుశీల్తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వాక్యలను ఖండించిన ఓయూ విద్యార్థులు.

**– డిఎస్ఏ, భీమ్ వార్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటాల దగ్ధం**



సికింద్రాబాద్, తెలంగాణ సేన: అమిత్ షా తన మాటలను వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్ కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా నిన్న పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసినా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద డిఎస్ఏ, భీమ్ వార్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ అమీత్ షా చిత్రపటాల దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఏ, భీమ్ వార్ విద్యార్థి సంఘాల బాధ్యులు శ్రావణ్, శ్రీకాంత్ లు మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న మూల వాసులను ఆర్య బ్రాహ్మణులు వర్ణ వివక్ష పేరుతో వేల సంవత్సరాలుగా దోపిడీకి గురిచేస్తూన్న ఈ మనువాదుల నుండి కాపాడడానికి ఏనాడు ఏ దేవుడు కూడా వారి కోసం రాలేదు. కానీ, వేల సంవత్సరాలుగా వర్ణ వ్యవక్ష పేరుతో దోపిడీకి గురి అవుతు అన్యాయానీకి, అణచివేతకు గురి అవుతున్న ఈ దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం అనే గ్రంధం ద్వారా అణగారిన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించి వేల సంవత్సరాలగా ఆర్యా బ్రాహ్మణియ మనువాదులు చేస్తున్న దోపిడీ నుండి ఈ ప్రజలను అభివృద్ధి పథంలోకి నడిపించిన మహానీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అలాంటి బాబాసాహెబ్ పేరు తలవడం మాకు ఫ్యాషన్ కాదు, అంబేద్కర్ పేరు ఒక విప్లవం అని, తన జీవితాంతం బడుగు బలహీన అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని అలాంటి వ్యక్తి పేరు తలవడం అనేది మా ఆత్మగౌరవం అని వారన్నారు. అలాగే నిన్న పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన అమిత్ షా ఈ రోజు నువ్వు అస్థానంలో ఉండి మాట్లాడుతున్నావంటే అది అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లనే అనే విషయం మర్చిపోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడటం సిగ్గుచేటని, భారతదేశాన్ని హిందు రాజ్యాంగా మార్చి మనువాదాన్ని అమలులోకి తీసుకవచ్చే ప్రయత్నంలో భాగంగా, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ అధికారంలోకి వచ్చిన మీరు ప్రజాస్వామిక వాదులపై దాడులు చేస్తూన్నరన్నారు. దేశంలో అంబేద్కర్ వాదులు చైతన్యం అవుతున్నారనే అక్కసుతో అమిత్ షా పార్లమెంట్ లో ఈ వాక్యాలు చేయడం భారతదేశానికే అవమానం అని వెంటనే అమిత్ షా తన వాక్యాలను వెనక్కి తీసుకొవాలని, ఆయనను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలనీ వారు డిమాండ్ చేసారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థులను, ప్రజాస్వామిక వాధులను ఐక్యం చేసి బీజేపీ, దాని అనుబంధ మనువాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు క్రాంతి రాజ్, ఉదయ్, దివాకర్, ప్రశాంత్, మహేష్, జయప్రకాశ్, హన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానించిన హెూం మంత్రి ఆమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**– ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ**

**– ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నిరసన ఆందోళన**




తెలంగాణ సేన నర్సంపేట డివిజన్ డిసెంబర్19/ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళనగా మాట్లాడి బహుజన సమాజాన్ని అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అంబేద్కర్ గారిపై పార్లమెంటులో అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర బిజెపి హెూం మంత్రి అమిత్ షా వైఖరిని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది భారత సమాజంలోని అణగారిన వర్గాల బిడ్డగా భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని నిండు పార్లమెంటులో ఏక వచనంతో సంబోధిస్తూ అవహేళనగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం భారత రాజ్యాంగంపై ఆయనకు బిజెపికి ఉన్న గౌరవం ఏ పాటిదో అర్థం అవుతుందని బిజెపి మనువాద సిద్ధాంతానికి ఇది మచ్చుతునకలాగా కనపడుతుందని జనాభాలో అధిక శాతంగా ఉన్న దళితులు, గిరిజనులు, బహుజనులు అణిచివేయబడాలని వారి ఉద్దేశమని నిరంతరం కష్టజీవులైన బహుజనులను దోచుకుంటూ అణచివేసి అగ్రవర్ణ పాలన కొనసాగించాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి అంబేద్కర్ పై ఏమాత్రం గౌరవం ఉన్న తక్షణమే హెూం మంత్రిగా అమిత్ షాను భర్తరఫ్ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణకు లౌకికత్వానికి దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ క్రమంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుక్కల యాకయ్య, బెజ్జంకి రాజేష్ పుట్టపాక సునీత, కసుబాల సతీష్,గడ్డం శీను, గడ్డం నిర్మల,బంగారి.సందీప్,. ఖాజా,ప్రమీల,లావణ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన తిరుపతి రెడ్డి



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎంబరి మమత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎంబరి మమత కు వచ్చిన 39 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది అని,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నివర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని సీఎం రేవంత్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా మన్నన పొందుతూ ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారం రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ పైఏకసభ్య కమిషన్ విచారణ చేపట్టాలి ఎం ఎస్ పి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ మాదిగ డిమాండ్



వరంగల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాతే ఉద్యోగ నియామకాలు జరపాలి ఉమ్మడి వరంగల్ హనుమకొండ జిల్లా జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గౌరవ డాక్టర్ షమీంఆఫ్టర్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకైఅధ్యయనం చేయడానికి నియామకం చేసిన ఏకసభ్యకమిషన్ను కలిసిన దళిత రత్న కళ్ళపల్లి ప్రణయ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు తో ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎస్సీలలోమాదిగలజనాభా వెనుకబాటుతనాన్ని పరిణామల్లోకితీసుకొనిఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం. ఎస్సీ కులాల లో ఎక్కువ జనాభా అతి వెనుకబడిన ఉన్న మాదిగ కులానికి. వాళ్ల వినతులనుపరిగణంలోకి తీసుకోవాలి. వర్గీకరణ జరిగేలా నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ను సమర్పించాలని.కమిషన్ చైర్మన్ డా..షమీముఅత్తర్.ఎం ఎస్ పి పార్టీ వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు.తడుగుల విజయ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు. కట్ల రాజశేఖర్ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు. బొట్ల నరేష్ మాదిగ నల్లబెల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతం సిద్ధు నవీన్ మాదిగ సుదర్శన్ మాదిగ రవి మాదిగ కొమ్ము కార్తీక్ మాదిగ గంగాధర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ ఇక్కుర్తి ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన ఓరుగంటి నాగమణి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 రూపాయలు మరియు 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చిరబోయిన మల్లయ్య, నాయకులు దడిగె పరుషరాములు, కందుల చిరంజీవి, సిహెచ్ నరసింహులు బోడ రాంనర్సయ్య, బోడ సాయి మల్లయ్య, ఆనందం, యేసయ్య ఓ ఉపేందర్, సారయ్య, సిహెచ్ కొమురయ్య, దడిగ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## కర్నాటి క్రియాన్స్ గారికి మొదటి జన్మదిన శుభాకాంక్షలు



ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కర్నాటి రవికుమార్ – గీత దంపతుల చిన్న తనయుడు, కర్నాటి క్రియాన్స్ గారికి మొదటి జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని, చదువులో ఉన్నత స్థాయిలో ఉండాలని, కోరుకుంటూ, అన్నయ్య: అయాన్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ ఇక్కుర్తి ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన ఓరుగంటి నాగమణి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 రూపాయలు మరియు 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చిరబోయిన మల్లయ్య, నాయకులు దడిగె పరుషరాములు, కందుల చిరంజీవి, సిహెచ్ నరసింహులు బోడ రాంనర్సయ్య, బోడ సాయి మల్లయ్య, ఆనందం, యేసయ్య ఓ ఉపేందర్, సారయ్య, సిహెచ్ కొమురయ్య, దడిగ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## 36వ రోజు మహా అన్నదాన ప్రసాద వితరణ

**– వంటశాల బృందం లచ్చమ్మ**



నర్సంపేట తెలంగాణ సేన పట్టణం యందు ఈరోజు 19 డిసెంబర్ 2024 గురువారం రోజున 24 మండల పూజ మహెూత్సవ సందర్భంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించిన దాతలు శింగిరి కొండ అన్నపూర్ణ మోహన్ దంపతుల కుమారుడు రామకృష్ణ జన్మదినం వదిన పల్లి శారద వెంకటేశ్వర్ల పెళ్లిరోజు పిట్ల సంధ్యారాణి శ్రీనివాస్ దంపతుల కుమారుడు అక్షత్ జన్మదిన సందర్భంగా శ్రీ తేజ శిరీష సవిత బాబురావు ఊకల్లు హవేలీ తోట వనజ సాంబశివుడు నాగవెల్లి విజయ కృష్ణారెడ్డి వంట సేవకులు రుద్రారపు లచ్చమ్మ, తీరాల శైలజ భూస ఎల్లమ్మ పొన్నం భాగ్యమ్మ ముప్పారపు సరోజన కల్పగిరి రవళి ఉప్పుల మమత రుద్రారపు శ్రీలత రుద్రారపు రవి మర్రి రాజు కామణి సర్వేశం, మండల సుమన్ సత్తెమ్మ జైపాల్ రెడ్డి లు స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలదల స్వాములకు భక్తులకి మహెూన్నతన ప్రసాద వితరణ చేయడం జరిగింది ఇటి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య వంగేటి గోవర్ధన్ గుప్తా, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ శింగిరికొండ వేణుగోపాల్ భూపతి లక్ష్మీనారాయణ రాజశేఖర్ శ్రీరాం కిరణ్ దొడ్డ వేణు మల్యాల రాజు భరత్ తీరం రవీందర్ రెడ్డి లతోపాటు ఆలయ కమిటీ బృందం అర్చకులు గురు స్వాములు గుమస్తా దేశ రాము శ్రీధర్ దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాటు పలు గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అమిత్ షా ప్లెక్సీ దగ్ధం



నల్గొండ, తెలంగాణ సేన: ఎస్సీ ,ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్లెక్సీని గురువారం సాయంత్రం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ దేశంలో సకల జనాలకు, యావత్ ప్రపంచం మొత్తానికి సర్వ హక్కులను ప్రసాదించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు . భారతదేశంలో ప్రజలందరికీ అన్ని హక్కులు అందాయంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లనే అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అంబేద్కర్ అంటున్నారని, దానికి బదులుగా దేవుని స్మరించుకుంటే మరో ఏడు జన్మల పుడతారని అమిత్ షా మాట్లాడడం చాలా దౌర్భాగ్యకరమన్నారు.ఈ దేశ ప్రజలు దేవుని చూడలే గాని ఆ దేవుడైన అంబేద్కర్ ద్వారానే ప్రతి ఒక్క రాజ్యాంగ హక్కులు కల్పించిన దేవుడని కొనియాడుతుంటే మనువాద ముసుగులో అంబేద్కర్ ని అగోరపరచడం చాలా దారుణమన్నారు. భవిష్యత్తులో ఖచ్చితంగా అమిత్ షా ఓటమికి బహుజన బిడ్డలు దేశ ప్రజలంతా అమిత్ షా కు తగిన గుణపాఠం చెప్తారని, కేంద్ర క్యాబినెట్ నుంచి తొలగించాలని ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, రాష్ట్ర నాయకులు హ్యూమన్ రైట్స్ నాయకులు మహమ్మద్ అలీ ,జిల్లా కార్యవర్గ సభ్యులు గంట సుమంత్ ,జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ ,జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి, నరేష్, శ్రీకాంత్ ,నవీన్ ,సుధీర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్ గురుకుల ప్రిన్సిపాల్ సస్పెండ్

**– ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టం**




యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, సర్వేల్ గురుకుల పాఠశాలలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, 50 లక్షల ఎక్స్రేషియా ప్రకటించాలని బాధ్యులైన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సర్వేల్ గురుకుల పాఠశాల ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు ధర్నాలో మాట్లాడుతూ సర్వేల్ గురుకులంలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం వలన విద్యార్థులను పనిచేస్తూ ఇబ్బందుల గురిచేస్తా ఉన్నారని అన్నారు సర్వేలు గురుకులం సమస్యలు నిలయంగా మారిందని అన్నారు ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్ల ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి 50 లక్షల చికిత్స ప్రకటించాలని ఉన్నారు ధర్నా కార్యక్రమానికి ఆర్డీవో గారు విచ్చేసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని అపోలో ఆసుపత్రి తరలించామని అన్నారు బాధ్యుడైన ప్రిన్సిపాల్ సస్పెండ్ చేస్తామని అన్నారు సర్వేలు గురుకులంలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని అన్నారు. తదనంతరం ధర్నా కార్యక్రమాన్ని విరమించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ రాజకీయ మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

## సర్వేల్ గురుకుల పాఠశాలలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని బాధ్యులైన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ డిమాండ్

మునుగోడు, తెలంగాణ సేన న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం, సర్వేల్ గురుకుల పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుదడియా రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపెల్లి బాలకృష్ణ ధర్నాలో మాట్లాడుతూ సర్వేల్ గురుకులంలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం వలన విద్యార్థులను పనిచేస్తూ ఇబ్బందుల గురిచేస్తా ఉన్నారని అన్నారు సర్వేలు గురుకులం సమస్యలు నిలయంగా మారిందని అన్నారు ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్ల ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి 50 లక్షల చికిత్స ప్రకటించాలని ఉన్నారు ధర్నా కార్యక్రమానికి ఆర్డీవో గారు విచ్చేసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని అపోలో ఆసుపత్రి తరలించామని అన్నారు బాధ్యుడైన ప్రిన్సిపాల్ సస్పెండ్ చేస్తామని అన్నారు సర్వేలు గురుకులంలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని అన్నారు. తదనంతరం ధర్నా కార్యక్రమాన్ని విరమించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుడ్డేటి సుజిత్ నాయకులు దొంతగోని అమరేందర్, తీగుళ్ల శ్రీనివాస్, సుక్క శ్రీకాంత్,మల్లెపెల్లి లలిత,కర్నాటి నరేష్, నడికుడి నర్సింహా, విక్రమ్, వికాస్, సుక్క స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు

## కొండాయి గోతికోయగూడెంలో హెల్త్ క్యాంప్



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 19 జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలమేరకు కొండాయి వైద్య అధికారి డా. %న%.ప్రణీత్ కుమార్ కొండాయి గోతికోయగూడెంలో హెల్త్ క్యాంపు హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే చేయడం జరిగింది. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు, ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయడం జరిగింది.38 మంది మందులు పంపిణి చేశారు. ఇ%శీ%దులో ముగ్గురు మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చాయని వారికి తగిన మందులు పంపిణీ చేశారు. గర్భిణీలు చెక్ చేసి ఆహారం మరియు పరిశుభ్రత గురించి చెప్పడం, ప్రజలకు వేడి చేసిన నీరు కాచి త్రాగమని చూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమ%శీ%లో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఆశలు లక్ష్మి, జ్యోతి,భాగ్య లక్ష్మి, సునీత పాల్గొన్నారు.

# మహిళల భద్రతే షటీమ్స్ లక్ష్యం

**విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన**
**బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు**
**మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద**




నర్సంపేట ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ అక్షర కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కెకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం ఎస్సై సునంద సమక్షంలో విద్యార్థినీ విద్యార్థులకు షీ టీం పనితీరు, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి అవగాహన కల్పించారు. కరుణాకర్ ఎస్ఐ ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ బాలికలను ,మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని, చదువుకునే పాఠశాలలో కానీ బయట గాని ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించిన, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712656935 సమాచారం అందించాలని సూచించారు. ఇట్టి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, ఫోక్సో చట్టం, డయల్ 100 యొక్క ప్రాముఖ్యత, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పై అవగాహన , మానవ అక్రమ రవాణా మద్యపాన నిషేధం మొదలగు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ కం హెచ్ఎం బిజు పీటర్, అధ్యాపక సిబ్బంది 160 మంది విద్యార్థిని విద్యార్థులు,షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి,రమేష్ భరోసా సిబ్బంది జోష్ణ , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# బలగం మొగిలయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది




నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన లిబలగం మొగిలయ్య' మృతి పట్ల వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బలగం మూవీ ఫేమ్ జానపద కళాకారుడు మొగిలయ్య స్వర్గస్తులయ్యారు. నర్సంపేట నియోజకర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన ఆయన గత కొద్ది రోజుల నుంచి కిడ్నీ వ్యాధితో పాటు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు.కొన్నాళ్లుగా ఇంటి వద్ద వైద్య చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో మృతి చెందాడు. కాగా, జబర్దస్త్ ఫేమ్ వేణు దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం బలగం. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాలో క్లైమాక్స్ పాట అందరినీ ఏడిపించిన విషయం తెలిసిందే. బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య దంపతులు పాడిన ఈ పాట తెలంగాణ ప్రజలను కన్నీళ్లు పెట్టించింది. “బలగం” మొగిలయ్యకు ఆపన్నహస్తం అందించన మాజీ శాసన సభ్యులు మాజీ శాసన సభ్యులు పెద్ది తెలంగాణ సినిమా “బలగం” లో చివరి ఎమోషనల్ పాట పాడి అందరిని ఆకట్టుకున్న నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగ జంగాల కళాకారులు “పస్తం మొగిలయ్య అనారోగ్యంతో బాధపడుతూ దయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆనాడు తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ సహాయ నిధి నుండి చికిత్స పూర్తయ్యేవరకు వైద్య ఖర్చులకు ఎన్ని లక్షలైన సరే %ూాజ% చెక్కును అందజేస్తామని, %ూాజ% ప్రొసీజర్ వెంటనే ప్రారంభించి ఒకటి/రెండు రోజుల్లో వైద్యం కొరకు మొగిలయ్య ని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం అందించడం జరిగింది. బలగం సినిమాలో తమ అద్భుతమైన పాట ద్వారా ప్రేక్షకులను మెప్పించిన దుగ్గొండికి చెందిన మొగిలయ్య-కొమురమ్మ దంపతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది.. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి మొగిలయ్య సమస్యను వివరించారు. అతనికి నిమ్స్ లో మెరుగైన వైద్యం ఇప్పించటమే కాకుండా పేద దళితకుటుంబానికి చెందిన మొగిలయ్యకు దళితబంధు మంజూరు చేయించడం జరిగింది.. – ఆది నుండి మొగిలయ్య కుటుంబానికి అండగా నిలిచారు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మొగిలయ్య కిడ్నీ సమస్యతో బాదపడుతుండటంతో మాజి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెల్లి అతనికి నిమ్స్ లో ప్రత్యేకంగా మెరుగైన వైద్యం అందేలా కృషి చేయటం మరియు దళిత బంధు అందజేయటం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్లు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి: మంద కిరణ్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కెవిపిఎస్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ మండల కార్యదర్శి మంద కిరణ్ మాట్లాడుత అమిత్ షా వ్యాఖ్యలను అంబేద్కర్ ని అవమానపరిచే వాక్యాలను మాట్లాడము తగదు అన్నారు ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రాజ్యసభలో 75వ రాజ్యాంగ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన చర్చలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ గురించి అవమానకరమైన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి. అని అన్నారు డాక్టర్ అంబేద్కర్ రూపశిల్పి అయిన భారత రాజ్యాంగం గురించి మాట్లాడుతూ అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం ఆయన ప్రధాని మోదీ అమిత్ షాకు మద్దతు ఇవ్వడం అర్థరహితం. అని అన్నారు ,అమిత్ షాకు హోం మంత్రి పదవి నుండి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బండారు శ్రీరాములు, లోకదాసు పవను, ఎల్లయ్య పాశం బాలయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు

## పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గారిని కలిసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్ మండలం:డిసెంబర్ 19 పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్. ఈరోజు హైదరాబాద్ లోని మహేష్ కుమార్ గౌడ్ గారి నివాసంలో కలవడం జరిగింది. యువజన కాంగ్రెస్ ఎన్నికలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలుపొందినందుకు పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్ గారిని మహేష్ కుమార్ గౌడ్ గారు అభినందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని, మీ రాజకీయ ఎదుగుదలకు అండగా ఉంటానని మౌనిక రమేష్ గౌడ్ గారికి తెలియజేశారు.

# మండల స్థాయిలో సెలెక్ట్ అయిన వారిని జిల్లా స్థాయిలో టోర్నమెంట్ లో సెలక్షన్స్ చేస్తాం

**– జిల్లా యువజన క్రీడల శాఖ ములుగు**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల ప్రకారం సీఎం కప్ 2024 క్రీడల పోటీలు గ్రామస్థాయిలో మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహిస్తామని స్పోర్ట్స్ అథారిటీ వారు ఆదేశించినారు. ఇట్టి ఆదేశముల ప్రకారంగా మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులతో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించవలసిన క్రీడలను క్రీడాకారులు స్వయంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు దిగువ తేదీలలో క్రీడలను నిర్వహించుటకు సన్నహాలు చేసియున్నాను కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు టీఎస్ డబుల్ ఆర్ ఎస్ జాకారం లో ఈ తేదీల ప్రకారంగా హాజరయ్యే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు గమనించవలసిందిగా యువజన క్రీడల అధికారి తులా రవి ఆదేశించడం జరిగింది. జిల్లా స్థాయిలో గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన వారిని స్టేట్ లెవెల్ లో పంపించడం జరుగుతుంది. బేస్బాల్, నెట్ బాల్, స్విమ్మింగ్, బాస్కెట్బాల్, వాలీబాల్ రెజ్లింగ్, ఫుట్బాల్, సైక్లింగ్ జూడో బిలియన్స్ అండ్ స్నూకర్ జిల్లా స్థాయిలో సెలక్షన్ కం టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 20. 12. 2024 తేదీలలో వాలీబాల్ బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్, వాలీబాల్ 21 .12 .2024 రోజున కూడా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా 22 .12 .2024 తేదీలలో రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిల్లెట్స్ అండ్ స్నోకర్స్ నిర్వహించడం జరుగుతుంది పైన తెలుపబడినటువంటి తేదీల ప్రకారము క్రీడాకారులు పాల్గొనవలసిందిగా కోరనైనది ములుగు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి ఒక ప్రకటనలో తెలిపినారు.

# నేడు ఆటో కార్మికుల అసెంబ్లీ ముట్టడి

**– ప్రతీ ఆటో కార్మికుడు పాల్గొనాలి**
**– ఎం డి ఉమర్ ఖాన్**



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : ఆటో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో కార్మికులు శుక్రవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం డి ఉమర్ ఖాన్ పులుపునిచ్చారు. ఉదయం పది గంటలకు ఏఐ టి యూ సి కార్యాలయం నుంచి ర్యాలీ ఉంటుందని, ప్రతీ ఆటో కార్మికుడు తప్పక పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.


## తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంటేష్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ఎన్నికైన డాక్టర్ చారకొండ వెంకటేష్ ని జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం డాక్టర్ చారకొండ వెంకటేష్ ను శాలువ కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కైసర్,ఎర్ర లక్ష్మయ్య,గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి పాల్గొన్నారు

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**– తీగల నాగరాజు**



స్టేషన్ ఘనపూర్, తెలంగాణ సేన న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తీగల నాగరాజ్ ఖండించారు. అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలన్నారు.

# ములుగు సీఐ శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ గొల్లపల్లి రాజేందర్



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ శ్రీమతి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండలంలో సీఐ గా విధులు నిర్వర్తిస్తున్న వంగపల్లి శంకర్ తండ్రి వంగపల్లి మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వేలేరు మండల కేంద్రంలో వారి నివాసంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపీ వారికి ధైర్యం చెప్పారు. వారితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమార్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నూనేటి శ్యామ్ల పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అక్రమ అరెస్టు లని - తీవ్రంగా ఖండిస్తూన్నాం

**– ములుగు జిల్లా కో కన్వీనర్ గుండాల రఘు**




ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్ కులాలను వర్గీకరిస్తామని ప్రకటన చేయంగ దానికి బదులుగా రాష్ట్రంలోని మాల,మాల- ఉపకులాల, సోదర సోదరీమణులు అసెంబ్లీని ముట్టడించి మా సత్తా చూపుతామని హెచ్చరించగా నేడు అర్ధరాత్రి సుమారు 12:00 గంటలకు ములుగు జిల్లాలో ఇంటలిజెన్స్ సమాచారం మేరకై మాల సింహాలను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టు అయిన వారిలో ములుగు జిల్లా ములుగు మండలంలోని కాసిందేవిపేట గ్రామ వాస్తవ్యుడు మాలల ఐక్య వేదిక ములుగు జిల్లా కో కన్వీనర్ శ్ గుండాల రఘు ములుగు పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేశారన్నారు. అదేవిదంగా జంగాలపల్లి గ్రామంలో కంకణాల శ్యామ్ గారలను, దేవగిరిపట్నం గ్రామం నుండి బోగం కుమారస్వామి, బోగం కిరణ్ లను ములుగు పట్టణ్ణం కేద్రం నుండి మాధారి భద్రయ్య, మాల సోదరీమణి ములుగు జిల్లా మహిళ నాయకురాలు పుర్రి స్వరూప, ములుగు పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులని ఉద్దేశించి షెడ్యూల్డ్ కులముల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ములుగు జిల్లా కో కన్వీనర్ గుండాల రఘు మాట్లాడుతూూ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో, వివిధ మండలాలలో, వివిధ గ్రామాలలో ఎంతో మందిని మాల సోదరీ సోదరీమణులని అరెస్టు చేసినారని తెలియ పరుస్తూ ఇలాంటి అక్రమ అరెస్టులకి మాలలం భయపడేది లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ షెడ్యూల్డ్ కులముల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తూ%శీ%దని ములుగు జిల్లా కో కన్వీనర్ గుండాల రఘు తెలిపారు.

# అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి.

- దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు
- అంబేద్కర్ వాదం శాస్త్రీయమైనది
- పాలడుగు నాగార్జున
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



నల్గొండ జిల్లా :ఈ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు.పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్క, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని “స్మరించడం” ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా,బొల్లు రవీందర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మినారాయణ,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య,డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ వ్యకాస జిల్లా నాయకులు మన్నెం బిక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా గుండాల సునిల్ చంద్ర



హైదరాబాద్,తెలంగాణ సేన న్యూస్ : హైదరాబాదులో జరిగిన హెచ్ ఆర్ ఓ ఏ ఐ జాతీయ మరియు రాష్ట్ర నాయకుల సమావేశ సందర్భంగా శ్రీ గుండాల సునీల్ చంద్ర కి హెచ్ ఆర్ ఓ ఏ ఐ రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రెటరీ బాధ్యతలను హెచ్ ఆర్ ఓ ఏ ఐఫౌండర్ అండ్ డైరెక్టర్ జాతీయ అధ్యక్షులు శ్రీ అయ్యప్ప అరుణాచల అడ్వకేట్ గార్లు అప్పగించి శాలువాతో ఘనంగా సత్కరించారు .. ఈ సందర్భంగా జాతీయ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోమిన్ భాష బాధ్యతలు గుర్తు చేస్తూ చురుగ్గా పని చేయాలని సూచించారు... ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఓ ఏ ఐ చైర్మన్ రాజా చిరంజీవి అడ్వకేట్ సౌత్ ఇండియా చైర్మన్ పి ధనలక్ష్మి , తెలంగాణ చైర్మన్ కె ఎల్ నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉమెన్ ఉమెన్ వింగ్ జాయింట్ సెక్రెటరీ వై కరుణశ్రీ, రంగారెడ్డి జిల్లా ఉమెన్ వింగ్ జాయింట్ సెక్రెటరీ టి లక్ష్మీ హాజరు అయ్యారు... ఈ బాధ్యతలు అప్పగించినందుకు గర్వంగా ఉంది అంటూ వ్యవస్థ కోసం కష్టపడుతాను అని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ హెచ్ ఆర్ ఓ ఏ ఐ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుండాల సునిల్ చంద్ర తెలియజేశారు

# ఆ ఇద్దరు కలిసి దేశ పరువు తీశారు

-మొదటిపేజీ తరువాయి

కలిసి దేశ పరువు తీశారని విమర్శించారు. జేపీసీ వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. అదానీ విషయంలో ప్రధానిని అడిగినా, కడిగినా కనీసం మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశ పరువు మంటకలిపిన అదానీపై విచారణ జరపాలని రేవంత్ డిమాండ్ చేశారు. భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని... చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్బీఐ నివేదించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలకు పూనుకుందని చెప్పారు. అదానీ అవినీతిపై చర్చించేందుకు, జేపీసీ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని... అలా చేస్తే అదానీ జైలుకు వెళ్లడం ఖాయమని రేవంత్ అన్నారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ నేతలు లొంగిపోయారని... అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. అదానీ అవినీతిపై జేపీసీ కోసం సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామని అన్నారు.

**ప్రజల వైపా.. వారి వైపా..**

తమ డిమాండ్ కోసం నిరసన తెలపడం, చట్ట సభలను స్తంభించడం చేస్తామన్నారు. ఎన్ని నిరసనలు చేసినా మోదీ దిగిరావడం లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. దేశం కోసం రోడెక్కుతామని.. చట్ట సభల్లో నిరసన తెలియచేస్తామని స్పష్టం చేశారు. "బీఆర్ఎస్ సన్నాసులు ముఖ్యమంత్రి నిరసన ఎలా చేస్తారు అని అంటున్నారు. నేను చేయను. మీరు చేయండి. అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి. బీజేపీ పెద్దల కాళ్ళు మొక్కి అరెస్టును తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల వైపా? అదానీ ప్రధాని వైపా కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత చెప్పాలి. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే మోదీ జైల్లో వేస్తారని కేసీఆర్ కుటుంబం భయపడుతోంది"అంటూ వ్యాఖ్యలు చేశారు.



**అందుకే రోడ్లపైకి వచ్చాం...**

త్వరలో రాష్ట్రపతి భవన్ కూడా ముట్టడిస్తామన్నారు. అదానీ విషయంలో వైఖరి ఏంటో రేపు పొద్దున్న వరకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ విషయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు రాజ్యసభ చైర్మన్‌కు లేఖ రాయాలన్నారు. ప్రజాకోర్టులో ప్రధానిని శిక్షించేదాక కాంగ్రెస్ పార్టీ కొట్లాడుతుందని.. ప్రధాని పట్టించుకోవడం లేదనే రోడ్లపైకి రావాల్సి వచ్చింది అంటూ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**పోటాపోటీ నిరసనలు...**

మరోవైపు రాజ్‌భవన్ వద్ద కాంగ్రెస్ ఆందోళన చేస్తుండగా.. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నిరసనకు దిగింది. అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేయగా... అదే సమయంలో అసెంబ్లీలో బీఆర్ఎస్ నిరసన చేపట్టింది. అదాని రేవంత్ భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ప్రధాని, రేవంత్ రెడ్డి కలిసిన ఫోటోలు ప్రదర్శిస్తూ అసెంబ్లీ లాబీల నుంచి మీడియా పాయింట్ వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ర్యాలీగా వెళ్లారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ నిరసనలతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది.

# దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్‌పై సభలో చర్చ పెట్టండి

**హైదరాబాద్ :** దమ్ముంటే ఫార్ములా - ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ది చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది.



2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని కేటీఆర్ మండిపడ్డారు.

రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి... ఏదో జరిగిందనే అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫార్ములా ఈ-రేస్ పూర్తిగా పారదర్శకంగానే జరిగిందని తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర ప్రజలకు నిజానిజాలు తెలుసుకునే హక్కు ఉందని, శాసనసభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అంశంపై సభలో చర్చ జరగాలని కోరుతూ తమ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు లేఖ కూడా ఇచ్చారని సీఎంకు రాసిన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. నిజానికి ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయి అని ఇదివరకే నేను వివరంగా చెప్పడం జరిగింది. అయినా మీ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉన్నది. కనుక మీరు శాసనసభలో ఈ అంశంపై చర్చ పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదాం. శాసన సభ సెషన్ జరుగుతున్నది కనుక మీకు అనుకూలమైన రోజే ఈ చర్చను పెట్టండి. మరోసారి చెబుతున్నాను. ఫార్ములా-ఈ అంశంలో ఎలాంటి అవకతవకలు కానీ, అవినీతి కానీ జరగలేదు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి చేసే ఈ రేస్‌ను కేవలం మీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు బలి చేశారు. దీనిపైన శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# సంక్రాంతి నుంచి మరో రెండు హామీలు

-మొదటిపేజీ తరువాయి

ప్రక్షాళన, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, సింగరేణి కార్మికులకు బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారు. సంక్రాంతికి తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అందులో ప్రధానంగా భూమి లేని పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు సీఎం రేవంత్ సర్కార్, దేశంలో ఎక్కడా లేని విధంగా సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. భూమి ఉంటే సాగుతో ఆదాయం అందుతుంది. అదే లేని వారి పరిస్థితి ఎట్లా అంటూ ఆలోచించిన ప్రభుత్వం, వారికి ఏడాదికి రూ. 12 వేలు అందించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 28న ఈ పథకానికి తొలి ఆడగు పడనుంది.అలాగే ఏ పథకం వర్తించాలన్నా రేషన్ కార్డు అవసరం. అర్హత ఉండి రేషన్ కార్డు లేని ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా ఇటువంటి వారికి మాత్రం రేషన్ కార్డు లేదన్నది వాస్తవం. అందుకే సంక్రాంతి పండుగ తర్వాత సుమారు 30 లక్షలకు పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది. దీనితో ఎన్నో పేద కుటుంబాలకు మేలు జరగనుంది. ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ద్వారా, రేషన్ కార్డు లేకుండా ఇబ్బందులకు గురవుతున్న వారి పరిస్థితి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అంతేకాదు సంక్రాంతి అంటేనే పాడిపంటల పండుగని కూడా చెబుతారు. అటువంటి పండుగకు రైతన్నలలో చిరునవ్వులు చిందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఏడాదిలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం, రైతు బంధు కూడా విడుదల చేయడం రైతన్నలకు అసలు సంక్రాంతి అంటే ఇదే అనే తరహాలో పథకం వరంగా మారనుంది.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాటలు కాదు పాలన చేతల్లో చూపిస్తామంటూ ప్రకటించారు. గత పాలకులు దోచుకున్నారు.. దాచుకున్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో వాటికి చోటు లేదు. ప్రజా సంక్షేమమే మా ధ్యేయమంటూ సీఎం చెప్పారు. సేమ్ టు సేమ్ అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ప్రజా పాలనకు కట్టుబడి సంక్రాంతికి వరాల జల్లు కురిపిస్తుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిరిసిల్ల కార్మికులకు పొంగల్ సందడి

**కరీంనగర్ :** వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి దొరికింది. సాంచల్ బంద్ అయి ఉపాధి కరువై ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న నేతన్నకు తమిళనాడు బాసటగా నిలిచింది. పొంగల్ చీరల ఆర్డర్ ఇచ్చి నేతన్నకు చేతినిండా పని కల్పించింది. వస్త్ర పరిశ్రమ నిలయమైన సిరిసిల్ల సాంచల చప్పుడుతో సందడిగా మారింది.ఏడాది కాలం ఉపాది లేమితో సిరిసిల్ల నేత కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. వారికి కాస్త ఊరటనిచ్చేలా తమిళనాడు ప్రభుత్వం భారీ ఆర్డర్ ఇచ్చింది. వచ్చే నెల జనవరి లో జరిగే పొంగల్ పండుగను తమిళ ప్రజలు వైభవంగా జరుపుకుంటారు. అక్కడి ప్రభుత్వం మహిళలకు పొంగల్ కానుకగా చీరలను అందజేయనుంది. అందుకు కావాల్సిన చీరల ఆర్డర్ ను తమిళ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చింది. దీంతో నేతన్నలకు చేతినిండా పని దొరికింది. తమిళనాడు చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నల ఇంటా ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది.తమిళనాడు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సంక్రాంతి (పొంగల్) పండుగకు పేదలకు చీరలను పంపిణీ చేస్తుంది. ఈసారి 3.12 కోట్ల చీరలు, పంచెల ఉత్పత్తికి రూ.485.25 కోట్లు కేటాయించింది. అందులో1.56 కోట్ల చీరలు ఉన్నాయి. ఇవి తమిళనాడు లోని తిరుపూర్,



కోయంబత్తూర్, సేలం, ఈరోడ్ ప్రాంతాల్లోని మరమగ్గాలకు ఆర్డర్లు ఇవ్వగా.. సమయం తక్కువగా ఉండడంతో పండుగకు సకాలంలో చీరలు కావాలని టెండర్ల ద్వారా సిరిసిల్ల కు ఆర్డర్లు ఇచ్చారు.11 లక్షల మీటర్ల చీరల బట్ట ఉత్పత్తి అర్డర్లు (సుమారు 2 లక్షల చీరలు) రావడంతో నేత కార్మికులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు చీరలు ఉత్పత్తి చేయడం ద్వారా నెల రోజులపాటు కార్మికులకు ఉపాధి లభిస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నేతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కోటి 30 లక్షల చీరెలు ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని పాలిస్టర్ బట్ట తయారు చేస్తే కనీస గిట్టు బాటు కావడం లేదని ప్రభుత్వమే కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు. తమిళనాడు ప్రభుత్వానికి అవసరమైన చీరల ఉత్పత్తితో సిరిసిల్లతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో చీరల సందడి నెలకొంది. సిరిసిల్లతోపాటు చంద్రంపేట, తంగళ్ళపల్లి, రాజీవ్ నగర్, గంగాధర మండలం గర్షకుర్తి ప్రాంతాల్లో తమిళనాడు చీరల ఉత్పత్తి చేస్తూ నేతన్నలు ఉపాధి పొందుతున్నారు. ఒక్క మీటరు బట్ట నేసి ఇస్తే రూ.6 ఇస్తున్నారు. అదే లేబర్ కు ప్రతీ మీటరుకు రూ.2.50 చెలిస్తారు. సాంచాలపై ఉత్పత్తి చేసిన బట్ట ఆధారంగా ఆసామికి, కార్మికుడికి కూలి లభిస్తుంది.సిరిసిల్లలో గతంలో తెల్లని పాలిస్టర్ బట్టను మాత్రమే ఉత్పత్తి చేసే నేత కార్మికులు పవర్ లూమ్స్ పై టెక్నాలజీ జోడించి వివిధ డిజైన్ లో బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగారు. మగ్గాలకు జకార్డ్, దాబీలను అమర్చుకొని కొంగు, చీరల బార్డర్, అంచుల్లో రకరకాల పలు రంగులను కలిపి అందమైన చీరలు నేశారు. దీంతో ఇప్పుడు సిరిసిల్ల వస్త్రానికి నవ్యత, నాణ్యత అదనుపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. త్వరలో మహిళా సంఘాల కు చీరలు పంపిణీ చేస్తామని తెలిపిన తెలంగాణ ప్రభుత్వం సిరిసిల్లలోనే ఆ చీరలను నేయించే సన్నాహాలు జరుగుతున్నాయి.

## ఆ పథకం తెచ్చి భూదందా చేశారు



-మొదటిపేజీ తరువాయి

చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. హైదారాబాద్ పరిధిలోనే ఇలాంటి భూములు సుమారు 15 వేల ఎకరాలు ఉంటాయని అంచనా వేస్తున్నామని, అంత కంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పార్ట్-బిలో భూమి అనుకున్న వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారని, ఆ తర్వాత వారు ఇంకొకరి పేరు మీద మ్యూటేషన్ చేశారని, ఇలా పెద్ద దందా జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూముల గురించి అడిగేవారు లేరని.. ఇనాం, ఎండోన్మెంట్, వక్ఫ్, అవెక్యు భూములన్నీ లూటీ చేశారని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల యజమానులు దేశంలో లేరని, వారంతా పాకిస్థాన్ వెళ్లారని, ఎవ్వరూ అబ్జెక్షన్ చెప్పకపోవడంతో అధికారులు సైతం సహకరించారని భట్టి ఆరోపించారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తుల మీద బదలాయింపు అయిందని ఆయన చెప్పారు. అదంతా ఇప్పుడు వాళ్ల హక్కు అయ్యిందని, ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చింది కాబట్టి భూమి వాళ్లదేనని చెప్పారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో అన్ని నిజాలూ నిగ్గ తేలుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క చెప్పారు.

## అసెంబ్లీ బయట డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు పెట్టాలి..

## హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి



శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలి.. వెంకట్ రెడ్డి కమీషన్ లిస్టు చదవమంటే నేను చదువుతాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని హరీష్ రావు సూచించారు

## ధరణి స్థానంలో భూభారతి



-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒక రోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీల్‌కు ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్నదాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసనసభలో భూభారతి బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో ఉన్న భూ సమస్యల పరిష్కృతం కోసం ఈ బిల్లును తీసుకువచ్చామని తెలిపారు. బిల్లును ప్రవేశపెడుతూ, ఈరోజు చరిత్రాత్మక, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసే రోజన్నారు. భూమి పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని, గ్రామాల్లో భూమి ప్రధాన జీవనాధారం అని మంత్రి పేర్కొన్నారు. కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలదని వివరించారు. 1971లో తెచ్చిన ఆర్‌వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు మనుగడలో ఉందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు భద్రత, భరోసా అని అన్నారు. ఇందిరమ్మను ఇప్పటికీ ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని తెలిపారు. గతంలో తెచ్చిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయని ఆరోపించారు. "కొత్త చట్టంలో భూదార్ అంశాన్ని చేర్చాం. ప్రతి రైతుకు భూదార్ కోడ్ అంశంపై కొత్త చట్టంలో ఉంది. గతంలో ప్రతి గ్రామంలో జమాబందీ జరిగేది. గతంలో 23 వేల మంది వీఆర్‌వోలు ఉండేవారు. ఒక్క కలం పోటుతో వీఆర్‌వో వ్యవస్థను రూపుమాపారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చారు. ఏటా జమాబందీ చేపట్టే అంశాన్ని కొత్త చట్టంలో పొందుపరిచాం. ల్యాండ్ ట్రైబ్యునల్ పునర్నిర్మాణంపై కొత్త చట్టంలో ఉంది. సీసీఎల్‌ఏ ద్వారా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చట్టంలో ఉంది." - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

**నాడు అన్న మాటలను నిజం చేస్తూ**

రాష్ట్ర ప్రజలకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లుగానే చేస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ముసాయిదా బిల్లును 40రోజులు వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టామన్నా ఆయన 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా పెట్టారాని వివరించారు. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలు పరిశీలించి భూభారతి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో అర్ధరాత్రి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారని ఆ పోర్టల్ కారణంగా 4 నెలలు రిజిస్ట్రేషన్లు జరగలేదని గుర్తుచేశారు. బేషజాలకు పోయి ధరణిని మార్చడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ రద్దు చేస్తున్నామని దాన్ని బంగాళాఖాతంలో వేస్తామంటే ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించారని చెప్పారు.

**భూ భారతిలో ఆరు మాడ్యూల్స్**

గతంలో ధరణిలో 33 మాడ్యూల్స్ ఉండేవి. భూభారతిని ఆరు మాడ్యూల్స్‌తో ప్రక్షాళన చేస్తున్నాం. ధరణి పోర్టల్‌లో ఆస్తుల వివరాలు చూసుకునే పరిస్థితి లేదు. కొల్లగొట్టిన భూములను సీక్రెట్ లాకర్ ధరణిలో పొందుపర్చారు. కొత్త చట్టంలో ప్రతి భూమి వివరాలు పొందుపరుస్తాం. ప్రభుత్వ భూముల కబ్జాపై భూభారతి ద్వారా ఫిర్యాదు చేసే అవకాశముందని మంత్రి అన్నారు.

# పెట్టుబడుల సంవత్సరాన్ని ఏర్పాటు చేస్తాం

తిరువనంతపురం : పరిశ్రమల శాఖ రూపొందించిన ఎంటర్‌ప్రెన్యూరియల్ ఇయర్ తరహాలో పెట్టుబడుల సంవత్సరాన్ని ఏర్పాటు చేస్తామని పరిశ్రమల శాఖ మంత్రి పి.రాజీవ్ తెలిపారు. భారీ ఉత్పాదక సంస్థల కంటే కేరళ మానవ వనరులు, అధిక నైపుణ్యం సామర్థ్యం, సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ప్రభావితం చేసే పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. కొచ్చిలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు ముందు ఏర్పాటు చేసిన స్టార్టప్ కాంక్లేవ్‌ను మంత్రి ప్రారంభించారు. కేరళకు పెట్టుబడులను ఆకర్షించడంలో స్టార్టప్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంవత్సరంలో భాగంగా 3.25 లక్షలకు పైగా ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించామని, రూ.22000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించబడ్డాయని తెలిపారు. పెట్టుబడిదారుడు ఈ అనుకూలమైన పరిస్థితి నుండి సంవత్సరంలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. స్టార్టప్‌లకు ఇప్పటికే ఉన్న ఆర్డర్‌ల ఆధారంగా రుణాలను పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి చెప్పారు. రాష్ట్ర



పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (కెఎస్ఐడిసి), కేరళ స్టార్టప్ మిషన్ (కె.ఎస్.యు.ఎం) ఈ సమ్మేళనాన్ని నిర్వహించాయి. ఐటీ సెక్రటరీ డాక్టర్ రతన్ యు ఖేల్కర్, కేఎస్ఐడీసీ ఎండీ ఎస్ హరికిషోర్, స్టార్టప్ మిషన్ సీఈవో అనూప్ అంబికా, కిన్‌ఫ్రా ఎండీ సంతోష్ కోసి థామస్ పాల్గొని, మాట్లాడారు.

# గాజాపై ఆగని దాడులు



గాజా : గాజాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల్లో గత 24గంటల్లో 38మంది మరణించారు. 203మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిపై మరోసారి బాంబుల వర్షం కురిసింది. సెంట్రల్, దక్షిణ గాజాల్లో సురక్షిత జోన్లుగా భావించిన శిబిరాలపై తీవ్రంగా దాడులు జరగడంతో పలువురు మరణించారు. కొత్త షరతులు విధించడం ఆపితేనే కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడం సాధ్యమవుతుందని హమాస్ తేల్చి చెప్పింది. దాడులు ముగిసిన తర్వాత గాజాలో సెక్యూరిటీని తమ దేశమే చూస్తుందని, ఏ చర్యలు తీసుకోవడానికైనా తమకు పూర్తి స్వేచ్ఛ వుంటుందని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి పేర్కొన్నారు. ఉత్తర గాజాలోకి ఇప్పటికీ సహాయ బృందాలను ప్రవేశించనివ్వడం లేదని ఐక్యరాజ్య సమితి మానవతా సంస్థ పేర్కొంది. ఆహారం, నీరు తీసుకెళ్లే మూడు సహాయ బృందాలను మంగళవారం వెనక్కి తిప్పి పంపేశారని పేర్కొంది. ఏడాదికి పైగా సాగుతున్న ఈ మారణహోమంలో ఇప్పటికి 45,097మంది పాలస్తీనియన్లు మరణించగా, 1,07,244మంది గాయపడ్డారు. గాజాలో తమ కార్యకలాపాలను నిషేధించినంత మాత్రాన పాలస్తీనా శరణార్ధుల చట్టబద్ధమైన హోదాపై ఎలాంటి ప్రభావం చూపదని యుఎన్‌ఆర్‌డబ్ల్యు పేర్కొంది. రేపటి నుంచే తమ స్కూళ్లు,. ఆరోగ్య కేంద్రాలు, సేవలన్నింటినీ నిలిపివేసినా పాలస్తీనా శరణార్ధులు అలాగే కొనసాగుతారని, వారి చట్టబద్ధ హోదా మారదని తెలిపింది.

వెస్ట్ బ్యాంక్‌లోని సల్ఫిట్ నగరంలోకి ఇజ్రాయిల్ సైన్యం చొచ్చుకెళ్లింది. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ వ్యాప్తంగా పలు నగరాల్లో అనేక దాడులు జరిపింది. ఉత్తర గాజాలోని బెయిట్ హనూన్ నగరంలో ఇజ్రాయిల్ ఆర్మీ జరిపిన దాడిలో ఆరుగురు పాలస్తీనియన్లు చనిపోయారు.

# ప్రత్యేక సంస్థతో మానవ

## అక్రమ రవాణా కేసుల దర్యాప్తు



న్యూఢిల్లీ: మానవ అక్రమ రవాణా కేసులను పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, ప్రాసిక్యూట్ చేసేందుకు విడిగా ఒక సంస్థను ఏర్పాటు చేయాలన్న వాదనలను తీవ్రంగానే పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. ఇటువంటి కేసుల్లోని బాధితుల భద్రత కోసం విడిగా, సమగ్రంగా ప్రొటోకాల్‌ను రూపొందిస్తామని పేర్కొంది. జస్టిస్ జెబి పార్దివాలా నేతృత్వంలోని బెంచ్ ముందు పిటిషనర్ ఎన్‌జిఓ ప్రజ్వల తరపు న్యాయవాది అపర్ణభట్ మాట్లాడుతూ, ఈ రవాణాకు పాల్పడే వ్యక్తులు చాలా తరచుగా పోలీసుల వల నుండి తప్పించుకుంటారని అన్నారు. సాధారణంగా నేరాలు జరిగే ప్రదేశాల్లో కొంతమంది అరెస్టవుతూ వుంటారని, వీరు కింది స్థాయి ఆపరేటర్లు లేదా బాధితులై వుంటారని, అంతేకానీ అసలు వ్యక్తులై వుండరని ఆమె వివరించారు. 2018-2022 మధ్య కాలంలో 10వేలకు పైగా అక్రమ రవాణా కేసులు నమోదు కాగా, కేవలం 1031 మంది మాత్రమే దోషులుగా నిర్ధారించబడ్డారని పేర్కొన్నారు. ఈ అక్రమ రవాణా కార్యకలాపాలకు అవసరమైన నిధులకు మూలాలు ఎక్కడున్నాయో తెలుసుకునే ప్రయత్నాలు జరగడం లేదని భట్ వివరించారు. ఇటువంటి సమస్యలను ఎదుర్కొనడానికి నేడు ఎలాంటి వ్యవస్థాగతమైన యంత్రాంగం లేదని తెలిపారు. 2016 సెప్టెంబరు కల్లా సంఘటిత నేరాల దర్యాప్తు సంస్థ (ఒసిఐఎ)ను ఏర్పాటు చేస్తామని కేంద్ర హోం శాఖ ఇచ్చిన హామీని సుప్రీం కోర్టు కూడా రికార్డు చేసిందని అపర్ణా భట్ గుర్తు చేశారు. దీనిపై అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భటి స్పందిస్తూ, కొత్తగా అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాలు ఈ ట్రాఫికింగ్ సమస్యను సమగ్రంగా ఎదుర్కొంటాయన్నారు.

కొత్త సంస్థ ఏర్పాటుపై స్పందిస్తూ ఇప్పటికే వున్న ఎన్ఐఎ, కొత్త క్రిమినల్ చట్టాలు, అక్రమ రవాణా నిరోధకచట్టం ఇవన్నీ కలిసి ప్రతిపాదిత సంస్థ అవసరాలు తీరుస్తున్నాయన్నారు. దీనిపై తీర్పును బెంచ్ రిజర్వ్ చేసుకుంది.

# మీరు పన్నులేస్తే మేమూ వేస్తాం..

## భారత్‌కు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్ : తమ దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారత్ సహా పలు దేశాలు అధిక పన్నులు వేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. తాము కూడా ఆ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అలాగే ఎక్కువ పన్నులు వసూలు చేస్తామని ఆయన విలేకరులతో అన్నారు. 'వారు మా మీద పన్నులు వేస్తే అంతే మొత్తంలో మేమూ వారిపై పన్నులు విధిస్తాం. మేము పన్నులు వేస్తే వారూ వేస్తారు. అన్ని సందర్భాలలోనూ వారు మాపై పన్నులు వేస్తున్నారు. మేమేమో వారిపై వేయడం లేదు' అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు పిటిఐ వార్తా సంస్థ తెలిపింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన భారత్, బ్రెజిల్ దేశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని అమెరికా వస్తువులపై ఈ రెండు దేశాలతో పాటు మరికొన్ని దేశాలు కూడా అధిక పన్నులు వసూలు చేస్తున్నాయని ట్రంప్ చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ వంద శాతం పన్ను వేస్తే అమెరికా కూడా ప్రతిగా అంతే వసూలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

'భారత్ మాపై వంద శాతం పన్ను వేస్తే మేము ఏమీ వేయకూడదా? మీకు తెలుసు. వారు మాకు ఓ సైకిల్ పంపితే మేము కూడా సైకిల్ పంపుతాం' అని అన్నారు.

# జమిలి బిల్లుపై 31 మందితో జెపిసి



న్యూఢిల్లీ: 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును పరిశీలించడానికి 31 మంది సభ్యులతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడానికి రాజ్యాంగం, సంబంధిత చట్టాలను సవరిస్తూ ఈ బిల్లు తీసుకొచ్చారు. ఈ కమిటీలో కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, నూతనంగా ఎన్నికైన ప్రియాంకగాంధీసహా 21 మంది లోక్‌సభ సభ్యులకు, మరో 10 మంది రాజ్యసభ సభ్యులకు స్థానం కల్పించారు. లోక్‌సభ నుంచి కమిటీలో ఉండబోయే 21 మంది సభ్యులలో 10 మంది బిజెపికి చెందిన వారు, ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలైన టిడిపి, జనసేన, శివసేన (షిండే), ఆర్‌ఎల్‌డిలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు, ఎన్‌సిపి, టిఎంసి, డిఎంకె, ఎన్‌సిపికి చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. బిజెపి నుంచి పిపి చౌదరి, సిఎం రమేష్, బాన్సూరి స్వరాజ్, పురుషోత్తం రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాళ్ రామ్, భర్తృహరి మహతాబ్, సంబిత్ పాత్ర, అనిల్ బలుని, విష్ణు దత్ శర్మ ఉన్నారు. జిఎం హరీష్ బాలయోగి (టిడిపి), శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే (శివసేన షిండే), చందన్ చౌహాన్ (ఆర్‌ఎల్‌డి), వల్లభనేని బాలశౌరి (జనసేన) ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారీ, సుఖదేయో భగత్ ఉన్నారు. ధర్మేంద్ర యాదవ్ (ఎస్‌పి), కల్యాణ్ బెనర్జీ (టిఎంసి), టిఎం సెల్వగణపతి (డిఎంకె), సుప్రియా సూలే (ఎన్‌సిపి) ఉన్నారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉండబోయే మరో పది మంది పేర్లను రాజ్యసభలో ప్రకటించనున్నారు.

# భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం

## చైనా విదేశాంగ మంత్రితో అజిత్ దోవల్ భేటీ



బీజింగ్ : సరిహద్దుల్లో శాంతి స్థాపన, గత నాలుగేళ్లుగా స్తంభించిన ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణతో సహా పలు అంశాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి మధ్య బుధవారం చర్చలు జరిగాయి. భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న దోవల్ మంగళవారమే ఇక్కడకు చేరుకున్నారు. ఐదేళ్ల విరామం అనంతరం జరుగుతున్న ప్రత్యేక ప్రతినిధుల 23వ సమావేశంలో పాల్గొనేందుకు వీరు అక్కడకు వెళ్లారు. చైనా కాలమానం ప్రకారం ఉదయం 10గంటలకు చర్చలు ఆరంభమయ్యాయి. తూర్పు లడఖ్‌లో గస్తీకి, బలగాల ఉపసంహరణ కుదిరిన ఒప్పందం నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాలను పునర్నిర్మించుకునేందుకు పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరుపుతున్నారు. భారత్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా వుందని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ మీడియాకు తెలిపారు. ఇరు దేశాల నేతల మధ్య కుదిరిన ఉమ్మడి అవగాహన, సర్దుబాటును అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాలను గౌరవిస్తూ, చర్చలు, కమ్యూనికేషన్ ద్వారా పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవాలని నేతలు భావించారు. సరిహద్దుల్లో శాంతి భద్రతల నిర్వహణపై ఇరు దేశాల ప్రత్యేక ప్రతినిధులు చర్చించనున్నారు. సహేతుకమైన, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని అన్వేషించాలని నిర్ణయించారు.

# కాన్‌కాస్ట్ స్టీల్ అండ్ పవర్ గ్రూప్ పై ఈడీ దాడులు

కోల్‌కత్తా : కోల్‌కత్తా జోనల్ ఆఫీస్ కాన్‌కాస్ట్ స్టీల్ అండ్ పవర్ గ్రూప్‌కు చెందిన 13 ప్రదేశాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో ?4.5 కోట్ల విలువైన బంగారం, ఆభరణాలతో పాటు లగ్జరీ వాహనంతో సహా ఎనిమిది వాహనాలను స్వాధీనం చేసుకుంది.

బ్యాంక్ మోసం కేసుకు సంబంధించి ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఎ)- 2002 ప్రకారం సోదాలు నిర్వహించారు. 30.9.2016న కంపెనీ ఎన్‌పిఎగా మారినందున గ్రూప్ మొత్తం ?6210 కోట్ల డిఫాల్ట్‌తో 11 ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఐదు ఆర్థిక సంస్థల నుండి క్రెడిట్ సౌకర్యాన్ని పొందిందని ఈడీ పేర్కొంది. కన్సార్టియం యొక్క లీడ్ బ్యాంక్ అయిన ఎస్.బి.ఐ దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా సంజయ్ సురేఖ, ఇతరులపై ఐపిఎస్ 1860 , అవినీతి నిరోధక చట్టం, 1988లోని వివిధ సెక్షన్ల కింద సిబిఐ, బిఎస్‌ఎఫ్బి నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒక ప్రకటనలో పేర్కొంది.

# రష్యా బలగాల అదుపులో బాంబు పేలుడు అనుమానితుడు

మాస్కో : సీనియర్ సైనిక జనరల్ సహా ఇద్దరు మృతికి కారణమైన మాస్కో బాంబు పేలుడుకు సంబంధించి అనుమానితుడిని తమ అదుపులోకి తీసుకున్నట్లు రష్యన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎఫ్ఎస్‌బి బుధవారం తెలిపింది. ఆ అనుమానితుడు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సర్వీసెస్ రిక్రూట్ చేసుకున్న ఉజ్బెక్ పౌరుడని పేర్కొంది. ఆ వ్యక్తి పేరును ఎఫ్ఎస్‌బి వెల్లడించలేదు. ఉక్రెయిన్ తనను నియమించిందని ఆ వ్యక్తే చెప్పాడని, 30ఏళ్ల లోపు వయసు వుందని తెలిపింది. ఉక్రెయిన్‌లో మాస్కో మిలటరీ ఆపరేషన్ సందర్భంగా చేపట్టిన చర్యలపై బ్రిటన్, కెనడాలతో సహా పలు దేశాల నుండి రష్యా సైనిక జనరల్ కిరిలొవ్ ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. నిషేధిత రసాయన ఆయుధాలతో యుద్ధం చేస్తున్నారంటూ సోమవారం ఉక్రెయిన్ ఆయనపై క్రిమినల్ దర్యాప్తు చేపట్టగా, మంగళవారం బాంబు దాడిలో చనిపోయారు. ఈ దాడిలో కిరిలొవ్ ప్రయాణిస్తున్న కారు బాగా దెబ్బతినగా, డ్రైవర్ గాయాలతో బతికి బయటపడ్డాడు. తన నివాసం నుండి కిరిలొవ్ బయటకు రాగానే రిమోట్ పరికరంతో పేలుడు పదార్ధాలను పేల్చివేసినట్లు భావిస్తున్నారు.

# మాస్కోలో పేలుడు



మాస్కో : రష్యా రాజధాని మాస్కోలో మంగళవారం జరిగిన బాంబు దాడిలో అత్యంత సీనియర్ మిలటరీ నేత, రష్యా ఆర్మీకి చెందిన రసాయన ఆయుధాల విభాగాధిపతి ఇగర్ కిరిలొవ్ మరణించారు. ఈ బాంబు దాడి జరిపింది తామేనని ఉక్రెయిన్ ప్రకటించింది. ఆగేయ మాస్కోలో ఒక అపార్ట్‌మెంట్ భవనం వెలుపల నిలిపి వుంచిన స్కూటర్‌లో పేలుడు పదార్ధం పెట్టారు. దాన్ని పేల్చివేయడంతో ఇగర్ కిరిలొవ్ ఆయన అసిస్టెంట్ చనిపోయారని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్‌లో రష్యా బలగాలు విజయం సాధించాయని అధ్యక్షుడు పుతిన్ చెప్పుకున్న మరుసటి రోజే రాజధానిలోని నివాస ప్రాంతంలో ఈ దాడి జరగడం గమనార్హం. రష్యా సైన్యంలో రసాయన, జీవ, రేడియోలాజికల్ ఆయుధాల విభాగానికి కిరిలొవ్ (54) నేతృత్వం వహిస్తున్నారు. కిరిలొవ్‌ను యుద్ధ నేరస్తుడిగా ప్రకటిస్తూ స్పెషల్ ఆపరేషన్‌లో భాగంగానే ఈ పేలుడు జరిపినట్లు ఉక్రెయిన్‌కి చెందిన ఎస్‌బియు సెక్యూరిటీ సర్వీస్ వర్గాలు తెలిపాయి. పేలుడు ధాటికి ఆ భవనంలోని పలు కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ముందు తలుపు దారుణంగా దెబ్బతింది. ఈ దాడిని తీవ్రవాద చర్యగా రష్యా అధికారులు పేర్కొన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. యుద్ధ రంగంలో నిషేధించిన రసాయన ఆయుధాలను ఉక్రెయిన్‌పై వినియోగించారని, ఆ రకంగా కిరిలొవ్ యుద్ధ నేరస్తుడని ఉక్రెయిన్ చెబుతోంది. యుద్ధ నేరాలకు ప్రతీకారం తప్పదని ఆ వర్గాలు హెచ్చరించాయి.

# జంక్ ఫుడ్ తింటున్నారా? మీ ఆ సామర్థ్యం ఖతం



కాలం మారినా కొద్దీ బబ్బర్లు గుడాలు జొన్నలు అవిసెలు లాంటి మన పురాతన ఆహార పదార్థాలు మాయమై బర్గర్లు పిజ్జాలు ఎగ్ పఫ్ లు నూడుల్స్ వంటి ఆధునిక పాశ్చాత్య వంటకాలు మన సమాజంలోకి వచ్చాయి. మన పప్పులు తింటే దేహానికి బలం.. ఆరోగ్యం.. ఈ పాశ్చాత్య బ్రెడ్డులు తింటే శరీరానికి హానికరం.. తొందరగా పైకి పోవడానికి ఈ తిండి మరింత బూస్ట్ నిస్తుంది. అందుకే ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతున్న వేళ మళ్లీ మన పురాతన వంటల వైపు అందరూ దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుతం మన ఆధునిక సమాజంలో మనిషి పనిలో పడిపోయి సరైన తిండి తినడం లేదు. ఆదరబాదరగా ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడుతున్నాడు. అప్పటికప్పుడు ఏది దొరికితే అదే తింటున్నాడు. అయితే జంక్ ఫుడ్ తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ జంక్ ఫుడ్ అప్పటికప్పుడు రుచికరంగా అనిపిస్తుందని.. కానీ లాంగ్ రన్ లో వచ్చేటప్పటికీ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. జంక్ ఫుడ్ తీసుకునే వారు జాగ్రత్తగా ఉండాల్సిందేనని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎందుకంటే ఎక్కువ జంక్ ఫుడ్ తీసుకునే పురుషుల వృషణాల పరిణామం తగ్గకపోవడంతోపాటు వారి వీర్యకణాల సంఖ్య కూడా భారీగా పడిపోతోందని హార్వర్డ్ యూనివర్సిటీ తాజాగా చేసిన పరిశోధనలో తేలింది. ఆరోగ్యకరమైన వ్యక్తులతో పోలిస్తే జంక్ ఫుడ్ తీసుకునే వారిలో వీర్యకణాల సంఖ్య 26 మిలియన్లు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అంటే జంక్ ఫుడ్ తో మీ పిల్లలు పుట్టే సామర్థ్యం కూడా తగ్గిపోతుందని తేలింది.

# తరచూ జలుబుతో కొవిడ్ నుంచి రక్షణ!




సీజన్ మారినప్పుడల్లా చాలామందికి జలుబు చేయటం సాధారణమే. అయితే అలా అవ్వడం మంచిదేనట! ఆ జలుబు.. రైనో, పారా ఇన్‌ఫ్లుయెంజా వంటి వాటిలానే కొన్ని రకాల కరోనా వైరస్‌ల వల్ల కూడా రావొచ్చు. అలాంటి జలుబు వల్ల శరీరంలో పెరిగే రోగ నిరోధక శక్తి కారణంగా కొవిడ్ వైరస్ నుంచి దీర్ఘకాలిక రక్షణ లభిస్తుందని యూనివర్సిటీ ఆఫ్ రోచెస్టర్ మెడికల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు వెల్లడించారు. అంతేకాదు కొన్నిసార్లు జీవితాంతం కొవిడ్ నుంచి రక్షణ లభించే అవకాశమూ ఉందట. అదెలా అంటే... గతంలో కరోనా వైరస్ కారణంగా జలుబు చేసిన రోగుల్ని పరిశీలించినపుడు ఆసక్తికర విషయం బయటికొచ్చింది. కరోనా వైరస్‌ను ఎదుర్కొనే రోగ నిరోధక వ్యవస్థలోని మెమొరీ బి కణాలు వైరస్‌లను గుర్తు పెట్టుకుంటాయట. దాంతో ఆ రకమైన వైరస్‌లు మళ్లీ శరీరంలోకి ప్రవేశించగానే ఈ మెమొరీ బి కణాలు స్పందించి యాంటీ బాడీలను విడుదల చేస్తున్నాయట. ఈ కణాలు దశాబ్దాల తరబడి శరీరంలో జీవించి ఉంటాయి. ఫలితంగా గతంలో ఇతరత్రా కరోనా వైరస్‌ల కారణంగా జలుబు చేసిన వాళ్లకి అంత త్వరగా కొవిడ్ రాకపోవచ్చు. ఒకవేళ కొవిడ్ వచ్చినా వాళ్ల మీద అంతగా ప్రభావాన్ని చూపించకపోవచ్చని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

# బాలల్లోనూ హై బీపీ.. భద్రం సుమా!



అధిక రక్తపోటు (హై బీపీ) అనగానే పెద్దవాళ్లే గుర్తుకొస్తారు. నిజమే. ఇది పెద్దవారిలోనే ఎక్కువ కావొచ్చు. అలాగని పిల్లల్లో ఉండకూడదనేమీ లేదు. కొందరికి వంశ పారంపర్యంగా.. కొందరికి ఇతరత్రా జబ్బులతో ఇది రావొచ్చు. కారణమేదైనా బాల రక్తపోటుపై నిర్లక్ష్యం తగదు. సకాలంలో గుర్తించి, చికిత్స చేయటం అత్యవసరం. లేకపోతే తీవ్ర దుష్ప్రభావాలకు దారితీసే ప్రమాదముంది. పిల్లలకా? అధిక రక్తపోటా? చాలామంది ఇలాగే ప్రశ్నిస్తుంటారు. 'చాల్లే పెద్ద చెప్పొచ్చా'వని పెదవి విరుస్తుంటారు. పిల్లల్లో అధిక రక్తపోటుపై మనదగ్గర సరైన అవగాహన లేదనటానికి ఇలాంటి వ్యాఖ్యలే నిదర్శనం. దీని గురించి తెలియకపోవటానికి, నిర్లక్ష్యం చేయటానికి కారణాలు చాలానే ఉన్నాయి. పెద్దవాళ్లు ఎలాంటి సమస్యతో ఆసుపత్రికి వెళ్లినా డాక్టర్లు విధిగా రక్తపోటునూ పరీక్షిస్తుంటారు. పిల్లల్లో ఇలాంటిది ఎక్కడా కనిపించదు. ఆ మాటకొస్తే వైద్య కేంద్రాల్లో పిల్లల రక్తపోటును కొలిచే సదుపాయాలే ఉండవు. ఒకవేళ ఉన్నా పిల్లలకు రక్తపోటు పరీక్ష చేయటం అంత తేలికైన పని కాదు. పిల్లలు ఒక దగ్గర కుదురుగా ఉండరు. చిన్న పిల్లలైతే డాక్టర్‌ను చూడగానే ఏడుపు లంకించుకోవచ్చు. వీరిని సముదాయించి, బీపీ పరీక్షకు ఒప్పించటానికి తల ప్రాణం తోకకు వచ్చినంత పనవుతుంది. దీంతో ఎందుకొచ్చిందిలే అనుకొని మిన్నకుండిపోతుంటారు. అంతేకాదు, అసలు బీపీ పరీక్ష ఎవరికి అవసరమనేది నిర్ణయించటమూ కష్టమే. ఇవన్నీ బాల బీపీని గుర్తించలేకపోవటానికి దారితీస్తున్నాయి. ఇప్పుడిప్పుడే కాస్తో కూస్తో అవగాహన పెరుగుతోంది. గత పదేళ్లుగా పిల్లల్లో రక్తపోటునూ నమోదు చేయటం ఒక పద్ధతిగా సాగుతోంది. గణాంకాలూ అందుబాటులోకి వస్తున్నాయి. నిజానికి పిల్లల్లో రక్తపోటు పెరుగుతోందనే విషయాన్ని అమెరికాలో 90ల్లోనే పసిగట్టారు. అప్పట్లో అక్కడ 5 శాతానికన్నా ఎక్కువ మంది పిల్లలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని గుర్తించారు. ఇప్పుడది దాదాపు 10 శాతానికి చేరుకుంది. మనదేశంలోనూ తక్కువేమీ కాదు. సుమారు 7% మంది పిల్లలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని అంచనా.

వయసుతో నిమిత్తం లేకుండా పెద్దవారిలో రక్తపోటును ఓ కచ్చితమైన సంఖ్యతో సూచిస్తాం. బీపీ 120/80 లోపుంటే నార్మల్. అదే 120/80 నుంచి 129/80 వరకు ముందస్తు రక్తపోటు దశ. అదే 130/80 నుంచి 139/89 వరకు మొదటి దశ.. 140/90, అంతకన్నా ఎక్కువైతే రెండో దశ హై బీపీగా పరిగణిస్తారు. పిల్లల్లో ఇలాంటి గంపగుత్త విధానం కుదరదు. అప్పుడే పుట్టిన శిశువు దగ్గర్నుంచి 13 ఏళ్లలోపు వరకు ఒక బృందంగా, 13-18 ఏళ్లు ఒక బృందంగా విభజించి చూడాల్సి ఉంటుంది. సాధారణంగా 13 ఏళ్లు పైబడ్డవారికి పెద్దవాళ్ల మాదిరి కొలమానాలే వర్తిస్తాయి. అదే 13 ఏళ్లలోపువారిలోనైతే వయసు, ఎత్తు, లింగ బేధం, బరువులను బట్టి రక్తపోటు నిష్పత్తిని (పర్సంటైల్) ప్రామాణికంగా తీసుకుంటారు. పర్సంటైల్ 90 కన్నా తక్కువగా ఉంటే నార్మల్‌గా భావిస్తారు. పర్సంటైల్ 90-95 ఉంటే ముందస్తు రక్తపోటు దశ అంటారు. ఒకరకంగా దీన్ని 120/80, అంతకన్నా ఎక్కువ అనుకోవచ్చు. పర్సంటైల్ 95-99 అయితే మొదటి దశ అధిక రక్తపోటుగా భావిస్తారు. అదే 99 కన్నా మించిపోయి, రక్తపోటు 12 ఎం.ఎం. హెచ్‌జీ దాటితే రెండో దశగా భావిస్తారు. ఇది చాలా ప్రమాదకరమైన దశ.

# మెరిసే దంతాల కోసం 'పసుపు'



పసుపు పచ్చగా ఉంటుంది.. దంతాలను ఎలా తెల్లబరుస్తుంది అని అందరికీ డౌట్ రావొచ్చు. దాని గురించి తెలుసుకుందాం. నేడు, పసుపు వివిధ చిన్న ఆరోగ్య సమస్యలకు ఇంటి చికిత్సగా ఉపయోగపడుతుంది. దంతాలు తెల్లబడటం కోసం ఇది ఇంటి దంత సంరక్షణలో చోటు సంపాదించింది. పసుపు వాడటం సురక్షితం, ఇది ఇతర దంత చికిత్సల కంటే బాగా పనిచేస్తుంది. పసుపు పళ్ళు తెల్లబడటానికి సహాయపడుతుంది. పసుపు ఒక ప్రసిద్ధ యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీమైక్రోబయల్ హెర్బ్, ఇది దంత సంరక్షణకు ఉపయోగపడుతుంది.

2012 లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం పసుపులోని కర్కుమిన్ చిగురువాపు లేదా చిగుళ్ల వ్యాధిని నివారించగలదని నిరూపించబడింది. ఇది దంత నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వివిధ నోటి క్యాన్సర్లను నివారించడంలో కూడా సహాయపడుతుంది. కొద్దిగా పసుపు పొడి తీసుకుని చిగుళ్లు, దంతాల మీద రుద్దాలి. ఆ తరువాత బ్రష్ చేయాలి. వెంటనే కడిగే బదులు, పౌడర్ కనీసం ఐదు నిమిషాలు మీ దంతాలపై ఉంచండి. తరువాత, మీ నోటిని నీటితో బాగా కడగాలి. అప్పుడు, సాధారణ టూత్‌పేస్ట్, టూత్ పౌడర్ లేదా ఇతర దంతాలను శుభ్రపరిచే ఉత్పత్తితో మీ దంతాలను మళ్లీ బ్రష్ చేయండి. నోరు ఇంకా పసుపుగానే ఉంటే మరోసారి బ్రష్ చేయాలి. పసుపు టూత్ పేస్ట్ ఇంట్లోనే ఈ విధంగా తయారు చేసుకోవచ్చు.. 4 స్పూన్ల ఇంట్లోనే తయారు చేసిన పసుపు కొమ్ముల పొడి/ 2 స్పూన్ల బేకింగ్ పౌడర్/ 3 స్పూన్ల కొబ్బరి నూనె ఈ మూడింటిని బాగా కలపాలి. కొద్దిగా తీసుకుని బ్రష్ మీద పెట్టి పళ్లు రుద్దాలి. పళ్ళు తెల్లబడటానికి పసుపు వాడటం ప్రమాదం కాదు. అయితే, పసుపును ఉపయోగించే ముందు మీకు అలెర్జీ ఉన్నదీ లేనిదీ నిర్ధారించుకోండి. రోజుకు ఒకసారి మాత్రమే ఈ పసుపు పేస్ట్‌తో బ్రష్ చేసుకోవాలి. పసుపు అనేది శాశ్వతంగా ప్రాచుర్యం పొందిన సహజ దంతాల తెల్లబడటం. సరిగ్గా ఉపయోగించినప్పుడు, పసుపు సురక్షితమైన ఎంపిక.

# రైతుల ఉద్యమం వెనుక కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా లక్షలాది రైతులతో ఢిల్లీ సరిహద్దులు కుంభమేళాను తలపిస్తున్నాయి. భారతదేశ చరిత్రలోనే ఇదొక కనీవినీ ఎరుగని రైతాంగ పోరాటం అని ఇటు భారతీయులతో పాటు అటు ప్రపంచదేశాలు కూడా చెబుతున్నాయి. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రైతులు ఉద్యమిస్తున్నారు. ఇన్ని రోజుల నుంచి కేంద్రం నుంచి అనుకూల స్పందన రానప్పటికి అనుకున్నది సాధించి తీరుతామనే దృఢ విశ్వాసం ప్రతి ఒక్క రైతులో ఇప్పటికీ కనిపిస్తుండటం విశేషం. పంజాబ్‌లో మెజారిటీ కుటుంబాలు వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్నాయి. వ్యవసాయ చట్టాలు తమకు వ్యతిరేంగా ఉండటంతో.. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయించాకే ఇంటికి తిరుగు ప్రయాణమవుతామని ప్రతినపూని వచ్చి ఇప్పటికి ఇంటికి వెళ్లకుండా ఉద్యమించేవారు ఇందులో చాలామందే ఉన్నారు. ఇక ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఇప్పటికే వందలాది రైతు సంఘాలు ఈ ఉద్యమంలో పాల్గొన్నాయి. ఆ సంఘాల్లో మహిళలు అత్యధికంగా ఉన్నారు. ఉద్యమంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీరంతా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉద్యమాన్ని విజయవంతంగా ముందుకు నడిపించడంలో తమవంత కృషి అందిస్తున్నారు. రైతుల వద్దకే వ్యాపారులు నేరుగా వెళ్లి పంట కొనుగోలు చేసుకోవచ్చు అని రైతు ఉత్పత్తుల వాణిజ్య, వ్యాపార చట్టం చెబుతోంది. దేశంలో కొన్ని లక్షల మంది ఒంటరి మహిళలకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. అసలు మన మార్కెట్ వ్యవస్థ మహిళా రైతులకు ఎన్నడూ అనుకూలంగా ఉన్న పరిస్థితి లేదు. కొత్త చట్టంలో భాగంగా వారు నేరుగా వెళ్లి ఉత్పత్తులను అమ్ముకోవడం సులువైన పని కాదు. దీనికి సంబంధించి గతంలోనే యూపీఏ ప్రభుత్వం ఓ కమిటీని కూడా వేసింది. ఆ కమిటీలో కవిత కురుగంటి అనే మహిళ కూడా సభ్యురాలిగా ఉన్నారు. 2015లో మోదీ ప్రభుత్వానికి నివేదికను సమర్పించినా.. ఆ మార్గదర్శకాలను ఎన్డీఏ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె చెబుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులతో పాటు పాలు, కూరగాయలు, అటవీ ఉత్పత్తులు తదితర వస్తువులపై రైతులు పెట్టే పెట్టుబడికి అదనంగా యాభై శాతం కలిపి కనీస మద్దతు ధరగా ప్రకటిస్తూ కేంద్రం చట్టం చేయాలని రైతు సంఘాలన్నీ దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నాయని ఆమె వివరించారు. ప్రస్తుతం తమ రెండో ప్రధాన డిమాండ్ కూడా అదేనని ఆమె తెలిపారు.

# కర్మ ఫలితమే అదృష్టం కర్మ్ కరే కిస్మత్ బనే జీవన్ కా యహ్ మర్మ్

## ప్రాణీ తేరే హాథ్ మేఁ తేరా అపనా కర్మ్



"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.

మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు.

శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం. "మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది. సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి. "కష్టాలను తలకెక్కించుకోలేని మనిషి సుఖాలను అనుభవించ సాధ్యపడదు" అని సత్యసాయిబాబా చెప్పేవారు. కష్టపడి పొందిన ఫలితమే మనిషికి సంతోషాన్ని, సంతృప్తిని కలిగిస్తుంది. ఎలాంటి కష్టం లేకుండా వచ్చేవి మానసిక ఆనందాన్ని కలిగించకపోగా అవమానాలకు గురిచేయవచ్చు. వ్యక్తిగత జీవితానికి పెను ముప్పుగా పరిణమించి ప్రాణాలచే పణంగాపెట్టే పరిస్థితి కూడా ఏర్పడవచ్చు అందుకే నిరుపేదైనా సంపన్నుడైనా శ్రమ శీలాన్ని అలవరుచుకోవడం ముఖ్యం.

# ఆంక్షల నేలపై కళను కొనసాగిస్తోంది!



సోరయా షాహిదీ... ప్రపంచవ్యాప్తంగా పేరున్న టాటూ ఆర్టిస్ట్. అఫ్ఘనిస్థాన్‌లో టాటూ కళాకారిణి అయిన తొలి మహిళ కూడా ఆమే. కానీ మహిళల స్వేచ్ఛపై ఆంక్షలున్న దేశంలో, తాలిబన్ల హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా టాటూ ఆర్టిస్ట్‌గా ఎదిగేందుకు ఆమె చాలా కష్టపడ్డారు. ఇన్నాళ్లు విదేశాల్లో తన టాటూ కళతో గుర్తింపు పొందిన సోరమా ఇప్పుడు సొంత దేశంలోనూ టాటూ కళకు గుర్తింపు తీసుకురావాలనుకుంటున్నారు. అయితే టాటూ తమ మత ఆచారాల ప్రకారం నిషేధం అంటూ కొందరు మతపెద్దలు ఆమె ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నారు. మహిళలు స్వేచ్ఛగా, సాధికారికంగా బతకాలని విశ్వసించే సోరయా ధైర్యంగా తనకు నచ్చిన పని చేసుకుపోతున్నారు. కాబూల్‌లో ఆమె నడుపుతున్న మొబైల్ టాటూ పార్లర్‌కు యువత నుంచి మంచి ఆదరణ లభిస్తోంది.

"చాలామంది మణికట్టు మీద, మెడ, కాళ్ల మీద టాటూ వేయించుకుంటున్నారు. అమ్మాయిలైతే సులభంగా ఉండే పువ్వులు, సీతాకోకచిలుక, తమకు ఇష్టమైన వారి పేర్లను టాటూలుగా వేయించుకుంటారు. "తాలిబాన్లు నా పనికి అడ్డు చెబితే, మహిళల స్వేచ్ఛ, సాధికారతను అడ్డుకోవాలని చూస్తే, వారికి వ్యతిరేకంగా నిలబడేవారిలో నేను మొదటివ్యక్తిని అవుతాను" అంటుంది సోరయా. ఆమె పని గిట్టని వారు పార్లర్‌పై ఆకస్మికదాడులు చేసే అవకాశం ఉండడంతో ఆమె ఎక్కువగా సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా టాటూ వేసుకోవాలనుకునే వారిని కలుస్తారు. కాబూల్‌లోని యూనివర్సిటీలో బిజినెస్ మేనేజిమెంట్ కోర్సు చదివిన సోరయా ఒకసారి టర్కీ వెళ్లినప్పుడు సరదాగా తన కుడిచేతి మీద బాణం గుర్తు టాటూ వేయించుకుంది. ఆ టాటూ చూసి వాళ్ల నాన్న, అన్నలు ఆమెను 'టాటూ నేర్చుకొనే బతుకు పో' అని కోప్పడ్డారు. మొదట్లో అయిష్టంగానే ఆమె టాటూ నేర్చుకున్నారు. కానీ పెళ్లయి, భర్తతో విడిపోయాక తన ఎనిమిదేళ్ల కుమారిడిని పోషించేందుకు ఒక పని అవసరమైంది. దాంతో పూర్తిగా టాటూ మీద దృష్టి పెట్టారు సోరయా. "అఫ్ఘనిస్థాన్‌లో ఒక మహిళగా బతికేందుకు ఎంతో ధైర్యం కావాలి. నాకు ఆ ధైర్యం ఉన్నందుకు నేను ఎంతో గర్వపడతాను" అంటున్న సోరయా అఫ్ఘన్ మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# వారానికి ఒక్కసారైనా...

ఎక్కడికైనా బయటకు వెళ్ళేటప్పుడు అందరికి గుర్తుకు వచ్చేది దువ్వెన. కానీ దీని పట్ల ఎవ్వరూ అంతగా జాగ్రత్తలు తీసుకోరు. కొందరికైతే దువ్వెనను శుభ్రం చేయాలనే ఆలోచన కూడా రాదు. ఇప్పటి కాలంలో బ్యాగుల్లో అన్నం బాక్స్ లేకపోయినా ఉంటున్నారు కానీ, దువ్వెన లేకుండా ఉండడం లేదంటే అతిశయోక్తికాదు. మరి ఇలాంటి దువ్వెనను ఎలా శుభ్రం చేయాలో చూద్దాం..

దువ్వెనలో చిక్కుకుపోయిన జుట్టును పెన్ను లేదా పెన్సిల్‌తో వదులు చేయాలి. ఆ తర్వాత కత్తెర సాయంతో ఎక్కడికక్కడ కత్తిరించి, బయటకు తీయాలి. ఆపై గోరువెచ్చని నీటిలో కొద్దిగా షాంపూ వేసి దువ్వెనను నానబెట్టాలి. ఇక మెత్తని బ్రష్‌తో దువ్వెనను బాగా రుద్దాలి. అలాగని గట్టిగా రుద్దితే దువ్వెనకు ఉండే పళ్లు విరిగిపోతాయి. కనుక కాస్త చూస్తూ రుద్దాలి. బాగా రుద్దిన తర్వాత మళ్ళీ గోరువెచ్చని నీటితో బాగా కడిగి పొడి టవల్‌తో తుడిచి ఆరబెట్టాలి. అలానే దువ్వెనను నానబెట్టి నీటిలో షాంపూ స్థానంలో బేకింగ్ సోడా, వెనిగర్‌ను ఉపయోగించవచ్చును. దువ్వెనను వారానికి ఒక్కసారైనా శుభ్రం చేసుకుంటే మంచిది.

తెలంగాణ సేన

# ట్రావిస్ హెడ్

## తల పొగరుదించిన ఆకాష్ దీప్

టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్‌దీప్ కూడా బ్యాటింగ్‌లో తన ప్రతిభను కనబరిచి భారత్‌కు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, అతను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఒక ఫన్నీ సంఘటన చోటు చేసుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. గబ్బా వేదికగా జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టులో టీమ్ ఇండియా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆకాశ్‌దీప్ చేసిన పని వ్యాఖ్యాతలను కూడా నవ్వించేలా చేసింది. బ్యాటింగ్ చేస్తున్న భారత ఫాస్ట్ బౌలర్ ఆకాశ్‌దీప్.. పక్కనే ఉన్న ట్రావిస్ హెడ్‌కి బంతి ఇవ్వకుండా మైదానంలో పడేశాడు. దీనికి ట్రావిస్ హెడ్ కోపంగా చూస్తూ ఉండిపోయాడు. ఆ తర్వాత, ఆకాష్ అలెక్స్ కారీకి సారీ చెప్పడం కనిపించింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న గబ్బా టెస్టు ఐదో రోజు తొలి సెషన్‌లో ఈ దృశ్యం కనిపించింది. టీమిండియా తొమ్మిది వికెట్లు కోల్పోయింది. జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్‌దీప్ చివరి వికెట్‌గా క్రీజులో ఉన్నారు. ఆకాష్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో.. ఓ బంతిని ఆడడం మిస్ అయ్యాడు. ఆ బంతి బ్యాట్‌కు తగిలి ప్యాడ్‌లో ఇరుక్కుపోయింది. సమీపంలో ఫీల్డింగ్ చేస్తున్న హెడ్ ఆకాష్ బంతిని తీసుకోవడానికి వచ్చాడు. ఆకాష్ ప్యాడ్ నుంచి బంతిని తీసివేస్తున్న సమయంలో.. ఆపై హెడ్ బంతిని అడిగాడు. కానీ, బంతిని హెడ్‌కి ఇవ్వకుండా, ఆకాష్ దానిని నేలపై విసిరాడు. ఆ తర్వాత, హెడ్ అతని వైపు చూస్తూ, బంతిని స్వయంగా తీయడం ప్రారంభించాడు. అప్పుడు ఆకాష్ వికెట్ కీపర్ అలెక్స్ కారీకి 'ఐ యామ్ సారీ' అని చెప్పుకొచ్చాడు. ఈ ఫన్నీ సంఘటన చూసి వ్యాఖ్యాతలు కూడా నవ్వడం మొదలుపెట్టారు. ఆ తర్వాత హెడ్ కూడా నవ్వుతూ కనిపించాడు. ఈ ఫన్నీ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా లైక్ అవుతోంది. అనంతరం ఆకాశ్‌దీప్ వికెట్‌ను ట్రావిస్ హెడ్ తీయడం గమనార్హం. 213 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయిన టీమ్ ఇండియా చివరి వికెట్‌కు అవసరమైన పరుగులను జోడిస్తోంది. క్రీజులో బుమ్రా, ఆకాష్ మధ్య మంచి భాగస్వామ్యం నెలకొని ఉంది. వీరిద్దరూ చివరి వికెట్‌కు 47 పరుగులు జోడించారు. కంగారూ జట్టు ప్రధాన బౌలర్లు బుమ్రా, ఆకాష్‌ల వికెట్లను తీయలేకపోయారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ బంతిని ట్రావిస్ హెడ్‌కి అప్పగించాడు. అతను తన రెండో ఓవర్ ఐదో బంతికి ఆకాష్‌ను అవుట్ చేసి భారత్‌ను 260 పరుగులకు తగ్గించాడు. ఆకాశ్ 44 బంతుల్లో 31 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు.

# డ్రాగా ముగిసిన గబ్బా టెస్ట్



భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న గబ్బా టెస్టు డ్రా అయింది. ఐదో రోజు వర్షం కారణంగా పెద్దగా ఆట జరగకపోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. సిరీస్ 1-1తో సమంగా మారింది. ఇక నాలుగో టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్‌లో జరుగుతుంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన గబ్బా టెస్టు డ్రా అయింది. ఐదో రోజు వర్షం కారణంగా పెద్దగా ఆట జరగకపోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆస్ట్రేలియా భారత్‌కు 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రతిస్పందనగా టీమ్ ఇండియా వికెట్ నష్టపోకుండా 8 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్రిస్బేన్‌లో భారీ వర్షం కురవగా, ప్రతికూల వాతావరణం కారణంగా మ్యాచ్ డ్రా అయింది. ప్రస్తుతం టెస్టు సిరీస్ 1-1తో సమంగా ఇరుజట్లు నిలిచాయి. తదుపరి మ్యాచ్ డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్‌లో జరగనుంది. మొత్తం మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు ఆధిపత్యం ప్రదర్శించినా నాలుగో, చివరి రోజు మాత్రం టీమిండియా అద్భుత ఆటతీరును ప్రదర్శించిందనడంలో సందేహం లేదు. ఆస్ట్రేలియా టీమిండియాకు కేవలం 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. గత పర్యటనలో ఆస్ట్రేలియాపై ఇదే మైదానంలో 328 పరుగుల స్కోరును ఛేదించిన టీమిండియా రికార్డు సృష్టించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి కూడా ఈ స్కోరును ఛేదించడం సాధ్యమనిపించింది. అయితే, వర్షం ఆస్ట్రేలియాను కాపాడినట్లు అంతా భావిస్తున్నారు. ఎందుకంటే గబ్బా మైదానంలో టీమిండియాకు అనుకూలమైన చరిత్ర ఉంది. గబ్బా టెస్టులో భారత జట్టు తరపున జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శన చేశాడు. అతను మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు, రెండవ ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అతని పేరిట 9 వికెట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా తరపున, ట్రావిస్ హెడ్ మొదటి ఇన్నింగ్స్‌లో 152 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. హెడ్ ?తర్వాత స్టీవ్ స్మిత్ తొలి ఇన్నింగ్స్‌లో 101 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు.

## రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా స్టార్ స్పిన్నర్..




ఆఫ్ స్పిన్నర్ ఆర్ అశ్విన్ గబ్బా టెస్టు ముగిసిన వెంటనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల అశ్విన్ తన అంతర్జాతీయ కెరీర్‌లో 765 వికెట్లు పడగొట్టాడు. అలాగే, టెస్టు క్రికెట్‌లో 6 సెంచరీల సాయంతో 3503 పరుగులు చేశాడు. భారత ఆఫ్ స్పిన్నర్ ఆర్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. గబ్బా టెస్టు ముగిసిన వెంటనే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటి వరకు భారత టెస్టు చరిత్రలో అత్యంత విజయవంతమైన బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ ఒకడిగా పేరుగాంచాడు. ఈ టూర్‌లో అతనికి ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం లభించింది. అడిలైడ్ తర్వాత, అతను గబ్బా టెస్టుకు దూరమయ్యాడు. గబ్బా టెస్టు సందర్భంగా అశ్విన్ టీమిండియా ఆటగాళ్లను కౌగిలించుకుంటూ కనిపించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని కౌగిలించుకున్నాడు. అశ్విన్ కూడా హెడ్ కోచ్ గంభీర్‌తో చాలాసేపు మాట్లాడి, ఆపై విలేకరుల సమావేశానికి వచ్చి రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చాడు. అశ్విన్ టెస్టు క్రికెట్‌లో 106 మ్యాచ్‌లు ఆడి 537 వికెట్లు తీశాడు. అతను తన పేరిట 37 ఐదు వికెట్లు సాధించాడు. మ్యాచ్‌లో 8 సార్లు 10 వికెట్లు తీసుకున్నాడు. అశ్విన్ వన్డేల్లో 156 వికెట్లు కూడా తీశాడు. టీ20లో అశ్విన్ 72 వికెట్లు తీశాడు. అతను తన అంతర్జాతీయ కెరీర్‌లో 765 వికెట్లు సాధించాడు. బ్యాట్స్‌మెన్‌గానూ అశ్విన్ [illegible] వేశాడు. టెస్ట్ క్రికెట్‌లో 3503 [illegible] అతను మొత్తం 6 టెస్ట్ సెం[illegible] క్రికెట్‌లో మొత్తం 8 సెంచరీలు చేశాడు. [illegible] పెద్ద మైలురాళ్లను సాధిం[illegible] వన్డే ప్రపంచకప్ గెలిచి[illegible]యాడు. అలాగే, 2013లో [illegible]సియా కప్‌ను కూడా అశ్విన్ గెలుచుకున్[illegible] ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులను కూడా అశ్విన్ గెలుచుకున్నాడు. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు డ్రాగా ముగిసింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరిగిన మ్యాచ్‌లో చివరి రోజైన బుధవారం కేవలం 25 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. ఆస్ట్రేలియా భారత్‌కు 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే వ[redacted]జు ఆట రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో టీమిండియా స్పిన్నర్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు.

# టీమిండియా కొత్త జెర్సీ




ఇండియన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కార్యదర్శి జయ్ షా, మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కలిసి, శుక్రవారం, నవంబర్ 29న భారత మహిళల క్రికెట్ జట్టుకు కొత్త వన్డే జెర్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జరిగింది. డిసెంబర్ 5 నుంచి ఆస్ట్రేలియాలో జరగనున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు ఈ జెర్సీని ఆవిష్కరించారు. భారత మహిళా క్రికెట్ జట్టుకు కొత్త జెర్సీ, కొత్త లుక్ తెచ్చిపెట్టిందని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. అదిరిపోయిందని అంటున్నారు. ఈ కొత్త జెర్సీలో భుజాలపై మూడు రంగుల తివర్ణ పతాకం ఉండటం ప్రత్యేకత. ముందు జెర్సీలో మూడు తెల్లటి చారలు మాత్రమే ఉండేవి. డిసెంబర్ 22 నుంచి 27 వరకు వడోదరలో జరగనున్న వెస్టిండీస్‌తో జరిగే మూడు వన్డే మ్యాచ్‌లలో భారత మహిళా జట్టు తొలిసారిగా ఈ కొత్త జెర్సీని ధరించనుంది. జెర్సీ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడిన జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, "ఈ జెర్సీని ఆవిష్కరించడం చాలా గర్వంగా ఉంది. వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్‌లో మేమే తొలిసారిగా దీన్ని ధరించడం చాలా ఆనందంగా ఉంది. ఈ జెర్సీ డిజైన్ నాకు చాలా నచ్చింది. ముఖ్యంగా భుజాలపై ఉన్న త్రివర్ణ పతాక రంగులు చాలా అందంగా ఉన్నాయి. ఇది చాలా ప్రత్యేకమైన వన్డే జెర్సీ" అని అన్నారు. మహిళా క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో ఆడే మ్యాచ్‌లకు ముందు ఆస్ట్రేలియాలో మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. ఆ తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి వెస్టిండీస్‌తో మూడు టీ20లు, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. 2023 నుంచి అడిడాస్ భారత క్రికెట్ జట్టుకు కిట్ స్పాన్సర్‌గా ఉంది.

అప్పటి నుంచి జట్టు తరచూ తమ జెర్సీలను మార్చుకుంటూ వస్తోంది. గత ఏడాది పురుషుల వన్డే ప్రపంచ కప్‌కు, ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్‌కు ప్రత్యేక జెర్సీలను తీసుకొచ్చారు. అంతేకాకుండా, బ్లూ కలర్ కాలర్‌తో కూడిన తెల్లటి పోలో షర్టు వంటి భారత జట్టు ప్రాక్టీస్ కిట్‌లు కూడా చాలా ప్రాచుర్యం పొందాయి. నవంబర్ 28న, పురుషుల జట్టు ఆస్ట్రేలియా పార్లమెంట్ హౌస్‌కు వెళ్లినప్పుడు ఈ తెల్లటి పోలో షర్టు ధరించారు. అక్కడ వారిని ప్రధానమంత్రి ఆంథోని ఆల్బనీస్ ఆహ్వానించారు.



# నితిన్ సినిమా వెనక్కి వెళ్లింది

నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాబిన్ హుడ్' మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు నిర్మాణసంస్థ ప్రకటించింది. అనుకోని పరిస్థితుల వల్ల సినిమాను వాయిదా వేయాల్సి వచ్చిందంటూ మైత్రీ మూవీస్ పోస్ట్ పెట్టింది. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపింది. నితిన్- వెంకీ కుడుముల కలయికలో రానున్న రెండో చిత్రమిది. శ్రీలీల కథానాయిక. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల చిత్రబృందం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లోనూ షూటింగ్ అప్‌డేట్ పంచుకుంది. షూటింగ్ దాదాపు పూర్తయిందని ఒక్క పాట మాత్రమే మిగిలి ఉందని చెప్పారు. అయితే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కారణంగా సినిమా విడుదల ఆలస్యమైనట్లు సమాచారం. నితిన్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్ మూవీగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇటీవల విడుదలైన టీజర్, పాటలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.



# విడుదల పార్ట్ 2 లెంగ్త్ రన్ టైంతో వెట్రిమారన్ టీంకు మరో ఛాలెంజ్?

కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ డైరెక్షన్‌లో విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విడుదల పార్ట్ 2 ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా తాజాగా ఆసక్తికర చర్చ ఒకటి నెట్టింట జరుగుతోంది. సీక్వెల్ రన్ టైం 2 గంటల 52 నిమిషాలు (172 నిమిషాలు). అయితే ఫస్ట్ పార్ట్‌తో పోలిస్తే కేవలం ఈ రన్ టైం 2 నిమిషాలే ఎక్కువ. పార్ట్ 1 లో తెలుగు వెర్షన్ విషయానికొస్తే రిలీజ్ సమయంలో రన్ టైం టాక్ ఆఫ్ ది పాయింట్‌గా నిలిచింది. పార్ట్ 1 లో స్లో నరేషన్ ప్రేక్షకులను రెండు పార్టులుగా డివైడ్ చేసింది. బలమైన కథాంశం ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన రాబట్టుకుంది. ఇప్పుడిక ఇదే లైన్‌లో సీక్వెల్ కూడా వస్తుండటంతో మరి తెలుగు ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. స్టోరీ టెల్లింగ్‌తో ఇంప్రెస్ చేసే వెట్రిమారన్ టీంకు రన్ టైం మాత్రం మరోసారి ఛాలెంజ్ కానుందంటూ ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు. మరి కంటెంట్ బాగుంటే చాలు ప్రేక్షకులు వాటన్నింటిని వెనక్కినెట్టేస్తారని సీక్వెల్ నిరూపిస్తుందా..? లేదా అనేది సర్వత్రాఉత్కంఠ నెలకొంది.